జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 15 సంచిక 187 విశాఖపట్నం | బుధవారం 23 మార్చి 2022 | 8 పేజీలు | వెల : 5.00



# 2024 అంత ఈజీ కాదు...?

గుంటూరు, మార్చి 22, :2019 ఎన్నికలకు ఈసారి జరగబోయే ఎన్నికలకు పొలిటికల్ సీన్ పూర్తిగా మారుతుంది. ప్రధానంగా జగన్ పార్టీ విషయంలో రివర్స్ అవుతుంది. గత ఎన్నికల్లో శత్రువులు ఉన్నా వారు విడివిడిగా పోటీ చేయడం జగన్ కు అడ్వాంటేజీగా మారింది. కానీ ఈసారి శత్రువులంతా ఏకమై జగన్ ను టార్గెట్ చేసే అవకాశాలే ఎక్కువగా కన్పిస్తున్నాయి. ఇంటా, బయటా ఈసారి శత్రువులు జగన్ కు మరింత ఎక్కువ కానున్నారు. కుటుంబంలోనే.... జగన్ కు సొంత కుటుంబంలోనే వ్యతిరేకత ఉంది. తల్లి విజయమ్మ, చెల్లెలు షర్మిల వచ్చే ఎన్నికలకు దూరంగా ఉంటారు. జగన్ కూడా వారి సాయాన్ని కోరే ఆలోచనలో లేరు. వైఎస్ కు సన్నిహితులైన ఉండవల్లి అరుణ్ కుమార్ వంటి నేతలు కూడా ఈసారి జగన్ కు సాయం చేయకపోగా అవసరమైతే నాలుగు రాళ్ల వేయడానికి సిద్ధమవుతారన్నది వాస్తవం. రాజకీయంగా ఎంతమంది శత్రువులను అయినా ఎదుర్కొనవచ్చు. కానీ కుటుంబంలో తలెత్తిన విభేదాలు జగన్ పాలన మీద కాకుండా వ్యవహారశైలికి మచ్చ తెచ్చే విధంగా ఎన్నికల సమయానికి మారతాయి. గత ఎన్నికల్లో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని రకాలుగా సాయం చేశారన్న టాక్ అయితే ఉంది. అయితే ఈసారి జగన్ కు కేసీఆర్ మద్దతు దొరికే అవకాశం లేదు. గత ఎన్నిలకు ఈసారి ఎన్నికలకు జగన్ పరిస్థితి (మిగతా 2లో..)



## ఎంపీ పదవికి అఖిలేష్ రాజీనామా

న్యూఢిల్లీ: సమాజ్‌వాదీ పార్టీ (ఎస్‌పీ) జాతీయ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ లోక్‌సభ సభ్యత్వానికి మంగళవారంనాడు రాజీనామా చేశారు. లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాను పార్లమెంటు కాంప్లెక్స్‌లో కలుసుకుని తన రాజీనామా పత్రాన్ని అందేశారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో అజాంగఢ్ పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి ఆయన గెలుపొందారు. (మిగతా 2లో..)

# పోలవరం పూర్తి చేస్తాం: జగన్




పోలవరం: పోలవరం ప్రాజెక్టు స్పిల్‌వే పూర్తి చేయకుండానే కాఫర్ డ్యామ్ కట్టారని, మధ్యలో మూడు పెద్ద ఖాళీలు వదిలి పెట్టారని సీఎం వైఎస్ జగన్ తెలిపారు. ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ ప్రగతిపై స్వల్ప కాలిక చర్చలో సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ఆర్థిక నష్టంతో పాటు నిర్మాణంలో విపరీతమైన జాప్యం జరిగిందని తెలిపారు. దిగువ కాపర్‌డ్యామ్‌కు కూడా భారీ నష్టం వాటిల్లిందని, పునాదిపైన, లోపల కలిపి 35.6 మీటర్ల మేర గుంట ఏర్పడిందని తెలిపారు. చంద్రబాబు తప్పిదాలతోనే పోలవరానికి ఈ పరిస్థితి వచ్చిందని సీఎం జగన్ అన్నారు. వక్రీకరణ, అబద్దాలపై ఆధారపడి రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. తాను విజనరి అని చెప్పుకునే చంద్రబాబు వల్లే ప్రాజెక్టుకు కష్టాలు వచ్చాయని తెలిపారు. కమీషన్ల కక్కుర్తితో ప్రాజెక్టును తన చేతుల్లోకి తీసుకున్నారు. 2013-2014 అంచనాల ప్రకారమే ప్రాజెక్టు కడతామని చెప్పారని అన్నారు. దీనిపై ప్రశ్నిస్తే అప్పట్లో అసెంబ్లీలో తమ గొంతు నొక్కారని అ?న్నారు. పోలవరం ప్రాజెక్టు కాదు.. చంద్రబాబే ఎత్తు తగ్గుతున్నారని తెలిపారు. చంద్రబాబుకు 2019 ఎన్నికల్లో ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కుప్పంలో కూడా చంద్రబాబుకు ఓటమి తప్పదని అ?న్నారు. ప్రత్యేక హోదాను తాకట్టుపెట్టి పోలవరం ప్రాజెక్టును తీసుకున్నారని చెప్పారు. ప్రాజెక్టు ఎత్తు తగ్గిస్తున్నామని చంద్రబాబుకు ఎవరు చెప్పారు? అని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తుపై ఎల్లో మీడియా దుష్ప్రచారం చేసిందని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు ఒక్క ఇంచు కూడా తగ్గించమని సీఎం జగన్ తెలిపారు. పోలవరం టూర్ పేరుతో రూ.100 కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేశారని సీఎం జగన్ తెలిపారు. పోలవరం వద్ద తన అనుచరులతో చంద్రబాబు భజన చేయించుకున్నారని చెప్పారు. 2023 ఖరీఫ్ కల్లా పోలవరం ప్రాజెక్టు పూర్తి (మిగతా 2లో..)



## ఆ ఇద్దరితో సోనియా గాంధీ భేటీ

న్యూఢిల్లీ : కాంగ్రెస్‌ను పూర్తిగా ప్రక్షాళన చేయాలని లేఖ రాసిన 23 మంది నేతల్లో ఇద్దరితో ఆ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ మంగళవారం తన నివాసంలో సమావేశమయ్యారు. ఇటీవల ఆమె ఈ గ్రూప్‌లోని గులాం నబీ ఆజాద్‌తో మాట్లాడిన సంగతి తెలిసిందే. 2020 ఆగస్టులో 23 మంది కాంగ్రెస్ నేతలు ఆ పార్టీని ప్రక్షాళన చేయాలంటూ ఆ పార్టీ అధినేత్రి (మిగతా 2లో..)

## ఏపీకి కొత్తగా ఏడు ఈఎస్ఐ ఆసుపత్రుల మంజూరు





అమరావతి: : ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది. రాష్ట్రంలో కొత్తగా ఈఎస్ఐ ఆసుపత్రులను ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏడు నూతన ఈఎస్ఐ ఆసుపత్రులను మంజూరు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. సోమవారం పార్లమెంట్‌లో బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించగా ఈ విషయాన్ని కేంద్ర మంత్రిత్వ శాఖ తెలిపింది. వీటిలో భాగంగా విశాఖలో రూ.384.26 కోట్లతో సీపీడబ్ల్యూడీ శాఖతో, విజయనగరంలో రూ.73.68 కోట్ల కేంద్ర నిధులతో MECON కంపెనీ ఆధ్వర్యంలో, కాకినాడలో రూ.102.77 కోట్ల కేంద్ర నిధుల కేటాయింపుతో సీపీడబ్ల్యూడీ శాఖ సహకారంతో కొత్తగా ఈఎస్ఐ ఆసుపత్రుల నిర్మాణం జరుగుతుందని కేంద్రం తెలిపింది. అలాగే గుంటూరు, పెనుకొండ, విశాఖ, అచ్యుతాపురం, నెల్లూరు శ్రీ సిటీలకు నూతన ఈఎస్ఐ ఆసుపత్రులు మంజూరు చేశామని.. అవి ప్రస్తుతం భూసేకరణ దశలో ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. వీటితో పాటు రాజమండ్రి, విశాఖలోని మల్కీపురంలో ఈఎస్ఐ ఆసుపత్రులు పునర్నిర్మాణంలో ఉన్నాయని, విజయవాడలో కూడా సీపీడబ్ల్యూడీ శాఖకు ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణం బాధ్యతలు అప్పజెప్పారని కేంద్రం తెలిపింది. (మిగతా 2లో..)

## ‘ఏపీకి రెండు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఇవ్వమని కోరాం’

న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన రైల్వే ప్రాజెక్టులపై కేంద్ర రైల్వేమంత్రిని కలిసినట్లు ఎంపీ విజయసాయిరెడ్డి తెలిపారు. ఏపీలోని పెండింగ్ రైల్వే ప్రాజెక్టులను కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లామని తెలిపిన విజయసాయి రెడ్డి.. అరకు రైలుకు విస్టాడోమ్ కోచ్‌ల సంఖ్య పెంచమని కోరినట్లు పేర్కొన్నారు. రైల్వేమంత్రిని కలిసిన అనంతరం విజయసాయిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ .. ‘ఏపీకి రెండు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశాం. రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో కోల్డ్ స్టోరేజ్‌లు ఏర్పాటు చేయమన్నాం. ఏపీలో రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేయాలని కోరాం. రైల్వేలో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశాం. వాల్తేర్ డివిజన్‌ను కొనసాగించాలని కేంద్ర మంత్రిని కోరాం. సౌత్‌కోస్ట్ రైల్వే జోన్ ఆపరేషన్ ప్రారంభించాలని విజ్ఞప్తి చేశాం’ అని తెలిపారు. తమ ప్రతిపాదనలపై కేంద్ర రైల్వే మంత్రి (మిగతా 2లో..)



# మతమార్పిడి నిరోధక బిల్లును ఆమోదించిన హర్యానా



చండీగఢ్: మతమార్పిడి నిరోధక బిల్లుకు మరో రాష్ట్రం ఆమోదం తెలిపింది. ఇప్పటికే ఉత్తరప్రదేశ్, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలు ఈ బిల్లును రూపొందించాయి. తాజాగా హర్యానా ప్రభుత్వం కూడా ఈ బిల్లును రూపొందించింది. అంతే కాదు, మంగళవారం ఈ బిల్లుకు హర్యానా అసెంబ్లీ ఆమోదం సైతం తెలిపింది. ఈ బిల్లును నిరసిస్తూ హర్యానా కాంగ్రెస్ అసెంబ్లీ నుంచి వాక్ ఔట్ చేసి నిరసన వ్యక్తం చేసింది. హర్యానా ప్రీవెన్షన్ ఆఫ్ అన్‌లాఫుల్ కన్వెర్షన్ ఆఫ్ రిలిజయన్ బిల్లు-2022 ప్రకారం.. (మిగతా 2లో..)

# మాల్యా, నీరవ్ మోదీ, చోక్సీ ఆస్తుల జప్తు...

## రూ.19,000 కోట్లకు పైగా స్వాధీనం...

న్యూఢిల్లీ : ఆర్థిక నేరాలకు పాల్పడి, విదేశాలకు పారిపోయిన విజయ్ మాల్యా, నీరవ్ మోదీ, మెహుల్ చోక్సీలకు చెందిన దాదాపు రూ.19,000 కోట్ల విలువైన ఆస్తులను స్వాధీనం చేసుకున్నట్లు కేంద్ర ప్రభుత్వం మంగళవారం తెలిపింది. ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి రాజ్యసభలో ఓ ప్రశ్నకు సమాధానంగా ఈ వివరాలను తెలిపారు. విజయ్ మాల్యా, నీరవ్ మోదీ, మెహుల్ చోక్సీ తమ సంస్థల ద్వారా ప్రభుత్వ రంగ బ్యాంకులను మోసగించారని పంకజ్ లిఖితపూర్వక సమాధానంలో తెలిపారు. వీరు రూ.22,585.83 కోట్ల మేరకు



బ్యాంకులను మోసగించారని చెప్పారు. మనీలాండరింగ్ నిరోధక చట్టం ప్రకారం వీరి నుంచి 2022 మార్చి 15 వరకు రూ.19,111.20 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేసినట్లు తెలిపారు. జప్తు చేసిన ఆస్తుల నుంచి రూ.15,113.91 కోట్ల విలువైన ఆస్తులను ప్రభుత్వ రంగ బ్యాంకులకు తిరిగి అప్పగించినట్లు తెలిపారు. రూ.335.06 కోట్ల విలువైన ఆస్తులను భారత ప్రభుత్వానికి స్వాధీనం చేసినట్లు చెప్పారు. ఈ ముగ్గురూ మోసగించిన ఆస్తుల్లో 84.61 శాతం ఆస్తులను 2022 మార్చి 15 వరకు జప్తు/స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. బ్యాంకులకు జరిగిన నష్టంలో 66.91 శాతం విలువైన ఆస్తులను తిరిగి బ్యాంకులకు/భారత ప్రభుత్వానికి అప్పగించినట్లు తెలిపారు. భారతీయ స్టేట్ బ్యాంకు నేతృత్వంలోని రుణదాతల కన్సార్షియంకు అప్పగించిన ఆస్తుల అమ్మకం ద్వారా రూ.7,975.27 కోట్లు వచ్చిందని తెలిపారు. ఈ ఆస్తులను ఈ కన్సార్షియంకు డైరెక్టరేట్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అప్పగించినట్లు తెలిపారు. ఈ సొమ్మును ఈ కన్సార్షియం స్వీకరించినట్లు తెలిపారు. మనీలాండరింగ్ నిరోధక చట్టం, 2002బీ ఫ్యూజిటివ్ (మిగతా 2లో..)

ప్రజా సమస్యలను మీడియా ద్వారా
ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా
ఎదగాలనుకుంటున్నారా?
అయితే రండి.
రెండు తెలుగు రాష్ట్రాల లోని 294
నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని
గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో
మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్
మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)
రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం
అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని
(Master Key) సాధిద్దాం
వివరాలకు సంప్రదించండి
AP : 88869 11944
TS : 76600 27678, 88860 90484

## 'ఏపీకి రెండు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఇవ్వమని కోరాం'

(మొదటి పేజీ తరువాయి)

సానుకూలంగా స్పందించినట్లు ఆయన? పేర్కొన్నారు. ఇదిలా ఉంచితే, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 120 మంది ఎంపీల నుంచి సంతకాలు సేకరించిన విషయాన్ని విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తాము పోరాడుతున్నామని, విశాఖ ప్రైవేటీకరణ వ్యతిరేక సమితితో కలిసి ఎంపీల సంతకాల జాబితాను ప్రధానికి ఇస్తామని విజయసాయిరెడ్డి తెలిపారు.

## మాల్యా, నీరవ్ మోదీ, చోక్సీ ఆస్తుల జప్తు...

(మొదటి పేజీ తరువాయి)

ఎకనమిక్ అఫెండర్స్ యాక్ట్, 2018 ప్రకారం మనీలాండరింగ్‌లో చిక్కుకున్న ఆస్తులను రుణాలిచ్చిన బ్యాంకులు సహా చట్టబద్ధమైన మూడో పక్షానికి అప్పగించే అధికారం న్యాయస్థానానికి ఉంది. విజయ్ మాల్యా, నీరవ్ మోదీ, మెహుల్ చోక్సీల కేసులకు కూడా ఈ చట్టాలు వర్తిస్తున్నాయి.

## ఎంపీ పదవికి అఖిలేష్ రాజీనామా

(మొదటి పేజీ తరువాయి)

ఇటీవల యూపీలోని కర్హాల్ అసెంబ్లీ నియోజవర్గం నుంచి కూడా అఖిలేష్ గెలుపొందడంతో ఆ సీటును ఉంచుకుని, లోక్‌సభ ఎంపీ సీటుకు రాజీనామా చేశారు. ఫరూక్ అబ్దుల్లాకర్హాల్ అసెంబ్లీ నియోజక వర్గం నుంచి అఖిలేష్ 67,504 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. ఆయనకు 1,48,196 ఓట్లు పోల్ కాగా, ఆయనపై బీజేపీ టిక్కెట్‌పై పోటీ చేసిన కేంద్ర మంత్రి ఎస్పీ సింగ్ బఘేల్ కేవలం 80,692 ఓట్లు పొంది, ఓటమిని చవిచూశారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడం అఖిలేష్‌కు ఇదే ప్రథమం. గతంలో ముఖ్యమంత్రిగా అఖిలేష్ పనిచేసినప్పుడు లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుడిగానే ఉన్నారు. అజాంఖాన్ సైతం...కాగా, జైలులో ఉంటూనే 2022 అసెంబ్లీ ఎన్నికల్లో సమాజ్‌వాదీ పార్టీ టిక్కెట్టుపై రాంపూర్ నియోజవర్గంలో పోటీ చేసి గెలుపొందిన అజాంఖాన్ సైతం తన లోక్‌సభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. రాంపూర్ నియోజకవర్గం నుంచి లోక్‌సభకు ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

## రామన్నపేట హై స్కూల్ ను సందర్శించిన సబ్ కలెక్టర్



చందర్లపాడు మార్చి 22 ప్రజా పలన ప్రతినిధి: చం దర్లపాడు మండల పరిధిలో రామన్నపేట గ్రామంలో సబ్ కలెక్టర్ జై నివాస్ సుడిగాలి పర్యటన చేశారు ఈ పర్యటనలో భాగంగా స్థానిక జడ్పీ హైస్కూల్ ను సం దర్శించి పిల్లలతో కాసేపు ముచ్చటించారు. ఈ సంద ర్భంగా భాగంగా ఆయన పాఠాలను బోధించారు. పా ఠశాల నిర్వహణ పై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పా రా సురేష్ ఇంగ్లీష్ అస్సిస్టెంట్ కోట మైసయ్య ఇతర ఉ పా ధ్యాయినీ ఉ పాధ్యాయ బృందం విద్యార్థులు తది తరులు పాల్గొ న్నారు.

## ఆరేళ్ల బాలికపై అత్యాచారం చేసిన దుర్మార్గున్ని వెంటనే ఎన్కౌంటర్ చేయాలి

### గోగులమూడి రాజు డిమాండ్

విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : తూర్పుగోదావరి జిల్లా కాపవరంలో మానవత్వాన్ని మరిచి కామంతో కళ్ళు మూసుకుపోయి ఆరేళ్ల బాలికపై అత్యాచారం చేసిన దుర్మార్గున్ని వెంటనే ఎన్కౌంటర్ చేయాలని పీవీ రావు మాల మహానాడు కృష్ణా జిల్లా అధ్యక్షుడు గోగులమూడి రాజు డిమాండ్ చేశారు మంగళవారంనాడు ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఇంటి వద్ద ఆడుకుంటున్న బాలికను అదే గ్రామానికి చెందిన 19 ఏళ్ల యువకుడు మాయమాటలు చెప్పి అత్యాచారం చేశాడని బాలిక కోసం తల్లి అమ్మమ్మ బంధువులు వెతుకుతుండగా అపస్మారక స్థితిలో ఉండగా బాలికకు రక్తస్రావాన్ని గుర్తించి ఆసుపత్రికి తరలించారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని ఆవేదన చెందారు. తూర్పు గోదావరి జిల్లా కాపవరంలో 6 ఏళ్ల బాలికను సమాజం సిగ్గు పడేలా ఘోరంగా అత్యాచారం చేసిన మానవ మృగం పేరు సత్యవాడ సత్యనారాయణ వాడు గతంలో ఒక మైనర్ బాలికను ఇలానే అత్యాచారం చేస్తే అక్కడ ఉన్న రాజకీయ నాయకులు వీరికి అండగా ఉండి వీడు మీద ఎలాంటి కేసు నమోదు అవ్వకుండా చేశారని మండిపడ్డారు. అప్పుడే వాడిని కఠినంగా శిక్షించి ఉంటే ఇప్పుడు ఆరేళ్ల బాలిక అత్యాచారానికి గురి అవకుండా ఉండేదని కలత చెందారు. బాలికను చాక్లెట్లు కొని ఇస్తానని నమ్మబలికి బాలికమీద కర్కశంగా అత్యాచారం చేసి అక్కడే ఆ బాలికను వదిలేసి పరారయ్యాడు వాడిని ప్రభుత్వం వెంటనే ఎన్కౌంటర్ చెయ్యాలి అని అన్నారు.తెలంగాణలో దిశ ఎన్ కౌంటర్ ని సమర్థించిన జగన్ వీడిని కూడా అలాగే శిక్షించాలని పివి రావు మాల మహానాడు పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మతమార్పిడి నిరోధక బిల్లును ఆమోదించిన హర్యానా

(మొదటి పేజీ తరువాయి)

హర్యానాలోని మైనర్లు, మహిళలు, వ్యక్తులు ముఖ్యంగా షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డ్ తెగలకు చెందిన వ్యక్తులను బలవంతంగా, మభ్యపెట్టి అయినా మతమార్పిడి చేసినా, అందుకు సహకరించినా నాలుగేళ్లకు తగ్గకుండా (పదేళ్లకు పెంచుకోవచ్చు) జైలు శిక్షతో పాటు, మూడు లక్షల రూపాయల జరిమానా విధిస్తారు. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ఈ బిల్లును ప్రవేశపెట్టారు. శివసేనఅయితే ఈ బిల్లుపై ప్రతిపక్ష కాంగ్రెస్ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. బలవంతపు చర్యలపై ఇప్పటికే రాజ్యాంగపరమైన చట్టాలు ఉన్నాయని, మళ్లీ దానికి కొత్తగా చట్టం చేయాల్సిన అవసరం ఏముందని ప్రతిపక్ష నేత భూపిందర్ హుడా ఆగ్రహం వ్యక్తం చేశారు. హర్యానా చరిత్రలో ఈరోజు 'చీకటి రోజు'గా నిలిచిపోతుందని మరొక కాంగ్రెస్ నేత కిరణ్ చౌదరి విమర్శించారు. కులాంతర, మతాంతర వివాహాలను ప్రోత్సహించి ప్రజల మధ్య పేరుకుపోయిన గోడల్ని బద్దలు కొట్టడానికి బదులు, వాటిని మరింత పటిష్టం చేస్తున్నారని విపక్ష నేతలు మండిపడుతున్నారు.

# ఏపీకి విమాన సర్వీసులు పెరిగేలా చర్యలు తీసుకోవాలి



ఢిల్లీ.మార్చి 22. ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విమానయాన సర్వీసుల పెంపుపై నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కేంద్ర విమానయాన మంత్రిత్వ శాఖను అభ్యర్థించారు. మంగళవారం జరిగిన లోక్ సభలో మాట్లాడుతూ.. ముందుగా ఉక్రెయిన్ నుండి విద్యార్థులను క్షేమంగా దేశానికి చేర్చడం పట్ల మంత్రిత్వశాఖకు అభినందనలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 5 ఎయిర్‌పోర్ట్‌లు ఉండగా.. అందులో తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్టులుగా ఉన్నాయన్నారు. కానీ ఈ మూడు ఎయిర్‌పోర్ట్‌ల నుండి దేశంలోని ముఖ్య పట్టణాలకు నేరుగా విమాన సర్వీసులు లేవని అన్నారు. ఈశాన్య రాష్ట్రాలు మినహాయించి, దేశంలోని అన్ని రాష్ట్రాల్లోని ముఖ్యపట్టణాలకు ఇతర రాష్ట్రాల్లోని ముఖ్యపట్టణాకు మరియు ఢిల్లీ నుంచి ముంబై నుంచి విమాన సర్వీసులు ఉన్నాయన్నారు. కానీ ఆంధ్రప్రదేశ్‌కు కనెక్టవిటీ పెంచేలా సర్వీసులు లేవని, దురదృష్టవశాత్తు ప్రపంచంలోనే ఎక్కువగా భక్తుల వచ్చే పుణ్యక్షేత్రమైన తిరుపతి పట్టణానికి కూడా డైరెక్ట్ విమాన సర్వీసులు ఇతర రాష్ట్రాల నుండి లేవని విన్నవించారు. అదే విధంగా ఏపీలో పెద్ద పర్యాటక కేంద్రమైన విశాఖ పట్టణానికి కానీ, పెద్ద వ్యాపార కేంద్రమైన విజయవాడ నగరానికి కూడా నేరుగా విమాన సర్వీసులు లేవని తెలిపారు. విమానాయాన మంత్రిత్వ శాఖ ఈ విషయాన్ని పరిశీలించి..ప్రాంతీయ అనుసంధాన పథకం (ఉడాన్ స్కీం) కింద వెనువెంటనే ఢిల్లీ, ముంబయి, కలకత్తా ఇంకా దేశంలోని ఇతర ప్రధాన నగరాల నుండి డైరెక్ట్ విమాన యాన సర్వీసులు నడుపుటకు గాను, తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఒక ప్రాంతం అభివృద్ధి చెందాలంటే.. రోడ్డు, రైల్వే, వాయు మార్గాలు అన్ని అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు.

## పూలేఅంబేడ్కర్ రాజ్యాధికార సమితి పార్స్ పీలేరు మదనపల్లె నియోజకవర్గం ఉపాధ్యక్షుడిగా యన్.మురళిమోహన్ నియామకం



పీలేరు మార్చి 21 ప్రజాపాలనప్రతినిధి: పూలే అంబెడ్కర్ రాజ్యాధికార సమితి పీలేరు నియోజకవర్గం ఉపాధ్యక్షుడిగా యన్.మురళిమోహన్ నియమితులయ్యారు. ఈ మేరకు రాజంపేట పార్లమెంట్ కన్వీనర్ ఎ. బలరాం యన్.మురళిమోహన్ ను నియమిస్తు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మురళీమోహన్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ తన పరిధి లో గల ముఖ్య నాయకులతో కమిటీలను నియమిచడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రాగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా నియమించి రెండు విభాగాల మధ్య సమన్వయ పరిచి వారందరి సహకారంతో బహుజన రాజ్యాధికార సాధనలో తనవంతు కృషి చేస్తానన్నారు .

## ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశంలో వినుకొండ ప్రాంత త్రాగు మరియు సాగునీటి గురించి గళం విప్పిన వినుకొండ నియోజకవర్గ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు




వినుకొండ మార్చి 22(ప్రజాపాలన ప్రతినిధి) :కొత్తగా నరసరావుపేట కేంద్రంగా ఏర్పాటు చేస్తున్న జిల్లాకు గుర్రం జాషువా పల్నాడు జిల్లాగా నామకరణం చెయ్యాలి.

గుర్రం జాషువా గారు మన వినుకొండలో జన్మించడం మన పల్నాడు ప్రాంతానికి దక్కిన అదృష్టం అని, అలాంటి మహనీయులను చిరస్థాయిగా గుర్తుంచుకునేందుకు వీలుగా ఆ మహనీయుని గొప్పతనాన్ని భవిషత్ తరాలకి తెలియజేసేందుకు నరసరావుపేట కేంద్రంగా ఏర్పాటు చేస్తున్న జిల్లాకు గుర్రం జాషువా పల్నాడు జిల్లాగా నామకరణం చేసినట్లయితే, మా పల్నాడు ప్రాంత చిరకాల కోరికను నేరవేర్చగలమని తెలిపారు.

2.వినుకొండ పట్టణంలోని త్రాగు నీటి సమస్య గురించి

వినుకొండ నియోజకవర్గంలోని గత ప్రభుత్వం హయంలో వినుకొండ మునిసిపాలిటికి సంబంధించి వినుకొండ పట్టణ ప్రజలకు అందించే త్రాగు నీటి సరఫరాలో జరిగిన అవినీతిని గురించి గుర్తు చేశారు.అందుబాటులో ఉన్న మంచినీటిని చెరువును బాగు చేయకుండా, తమ నాయకుల స్వార్ధ ప్రయోజనాల కోసం వినుకొండ పట్టణ ప్రజల దాహార్తిని తీర్చకుండా, వినుకొండ పట్టణానికి త్రాగునీటి సమస్య ఉంది అనే ఒక కారణాన్ని చూపిస్తూ వినుకొండ పట్టణంలోని ప్రజలకి ట్యాంకర్ల ద్వారా త్రాగు నీటిని అందిస్తున్నామనే నెపంతో ప్రతి సంవత్సరం 6 నుండి 7 కోట్ల రూపాయల ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేశారని అన్నారు.కానీ, మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలో కేవలం 60 లక్షల ఖర్చుతో 60 ఎకారాలు ఉన్న చెరువును 270 ఎకరాలుగా విస్తరించి వినుకొండ ప్రజల దాహార్తిని తీర్చామనిమని తెలిపారు.

3.5 లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల నిర్మాణానికి సంబందించి

అదే విధంగా నూజెండ్ల మండలంలో నెలకొని ఉన్న త్రాగునీటి, సాగునీటి సమస్యను తీర్చేందుకు (1.ములకలూరు, 2.ఉప్పలపాడు, 3.కంభంపాడు, 4.కొత్త కొత్తపాలెం, 5.పువ్వాడ) 5 లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల నిర్మాణానికి సంబందించిన సర్వేలను ప్రతిపాదనలను సంబందిత శాఖల వారికి పంపించి, సంబందిత (హైడ్రాలేన్స్ క్లియరెన్స్) అనుమతులు తీసుకోవడం జరిగిందని తెలిపారు.ఈ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల నిర్మాణానికి సంబందించిన ఆర్థిక అనుమతులు ఇచ్చి ఈ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసినట్లయితే మా నియోజకవర్గంలో నూజెండ్ల మండలంలోని అనేక గ్రామాలకి త్రాగునీరు, సుమారు 30 వేల ఎకరాలకి సాగునీరు అందించగలమని తెలిపారు.

4. బొల్లాపల్లి మండల త్రాగు నీటి సమస్య గురించి

బొల్లాపల్లి మండలంలోని పలు గ్రామాల ప్రజలు త్రాగునీటి సమస్యతో అల్లాడుతున్నారని, అసలే అడవి ప్రాంతం కావడంతో ప్రజలు త్రాగు, సాగు నీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సంబంధిత అధికారులు మంచినీటి చెరువు కోసం గతంలో ఎన్నో సంవత్సరాల క్రితమే స్థలాన్ని కేటాయించినప్పటికీ, ఆ చెరువుకు నీటిని సరఫరా చేయడంలో గత ప్రభుత్వాలు విఫలమవ్వడంతో అక్కడి ప్రజలకు త్రాగడానికి నీరు లేక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.బొల్లాపల్లి చెరువు నిర్మాణం మనం సకాలంలో పూర్తి చేస్తే త్రాగునీటి సమస్యతో అల్లాడిపోతున్న బొల్లాపల్లి మండలంలోని దాదాపు 20 గ్రామాలకు పైగా త్రాగు నీరు అందించగలమని క్రింది గ్రామాల పేర్లు తెలిపారు.

1.వడ్డెంగుంట, 2.మూగచింతలపాలెం, 3.గంగులపాలెం, 4.బొల్లాపల్లి, 5.లక్ష్మీపురం తండా, 6.మాలపాడు, 7.బండ్లమోటు, 8.రేమిడిచెర్ల, 9.గుమ్మనంపాడు, 10.అయ్యన్నపాలెం, 11.మర్రిపాలెం, 12.రావులపురం, 13.గండిగనుమల, 14.షోలయపాలెం, 15.గరికపాడు, 16.చక్రాయపాలెం, 17.పమిడిపాడు, 18.ఎన్.యస్.కె. తండా, 19.లింగంగుంట్ల తండా, 20.చెంచుకుంట తండా.

ొల్లాపల్లి గ్రామానికి కొన్ని కిలోమీటర్ల దూరంలో ఉన్న నాగార్జున సాగర్ కాలువ నుండి పైపు లైను ద్వారా నీటిని చెరువులోకి తీసుకువస్తామని, ఇందు కోసం అవసరమైన అంచనాలను రూపొందించి, ప్రభుత్వం దృష్టికి తీసుకొనివెళ్ళడం జరిగిందని అన్నారు. మరి కొన్ని రోజుల్లో ఈ చెరువుకి సంబంధించిన పనులు ప్రారంభం అవుతాయని, పనులు ప్రారంభం అయిన అతి తక్కువ సమయంలోని ఈ చెరువు పనులను పూర్తి చేసి బొల్లాపల్లి మండలంలోని పలు గ్రామాల ప్రజల త్రాగు నీటి సమస్యను పూర్తిగా నిర్మూలిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.

5. వేల్పూరు లోని త్రాగునీటి సమస్య గురించి

వేల్పూరు గ్రామానికి గతంలో %చీరా% కాలువ నుండి గ్రామంలో ఉన్న చెరువుకి పైప్ లైను ఉండేదని (నడికుడి–శ్రీకాళహస్తి) రైల్వే నిర్మాణ పనులలో భాగంగా ఈ పైప్ లైను పాడైపోవడం వలన గ్రామంలో ఉన్న చెరువుకి నీటి సరఫరా ఆగిపోయింది. తద్వారా గ్రామస్థులు త్రాగు నీటి సమస్యను ఎదుకోవాల్సి వస్తుందని, ఈ పైప్ లైనును పునరుద్దరీకరించి గ్రామంలో నెలకొన్న మంచినీటి సమస్యను తీర్చమని సంబందిత మంత్రి వర్యులను కోరడం జరిగింది.

## బట్టా మోహనరావు సామాజిక సేవాదృక్పథం ప్రశంసనీయం: విశ్రాంత ప్రొఫెసర్ కట్టా నాగేశ్వరిభాస్కర్



చీరాల : బట్టామోహనరావు, పుష్పవల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, అన్నదానం,ఇతర సేవాకార్యక్రమాలు, ప్రశంసనీయమని, బట్టా మోహనరావు సామాజిక సేవాదృక్పథం సూర్తీదాయకమని, విశ్రాంత ప్రొఫెసర్ కట్టా నాగేశ్వరి భాస్కర్, విశ్రాంత అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ కట్టా రాజ్ వినయ్‌కుమార్ లు అన్నారు. చీరాల మండలం జాండ్రపేట గంగాభ్రమరాంబ సమేత నాగలింగేశ్వరస్వామి వారి దేవాలయంలో, బట్టా మోహనరావు, పుష్పవల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, విశ్రాంతఉపాధ్యాయులు బట్టా మోహనరావు, పేదప్రజలకు అన్నదానం నిర్వహించారు.ఈ సందరరేగా ముఖ్యఅతిథులుగా హాజరైన, విశ్రాంతఆచార్యులు కట్టా నాగేశ్వరిభాస్కర్ మాట్లాడుతూ, తాను కూడా జాండ్రపేట లో విద్యనభ్యసించానన్నారు. చీరాలలో ఉన్న కళాశాలలో ఇంటర్, డిగ్రీ పూర్తిచేసుకుని ఉన్నతచదువులు చదువుకుని, ప్రొఫెసర్‌గా ఉద్యోగం చేసానని, ఆరోజుల్లో మహిళలు హైస్కూల్‌విద్యతోనే ముగించేవారన్నారు. కేవలం అమ్మ ఇచ్చిన ప్రోత్సాహం, వెన్నంటిఉండి అందించిన ధైర్యం తో, ఉన్నతస్థాయికి ఎదిగేందుకు దోహదపడిందన్నారు.మోహనరావు ఈకార్యక్రమానికి ఆహ్వానించి, అన్నదానం చేయించడం చాలా ఆనందంగా ఉందని, బట్టా మోహనరావు సామాజిక సేవా దృక్పథం ప్రశంసనీయం, మరియు సూర్తీ దాయకమన్నారు.బట్టా మోహనరావు,పుష్పవల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, అతిధులిరువురిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ కట్టా రాజ్ వినయ్ కుమార్, మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

## ఆ ఇద్దరితో సోనియా గాంధీ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

సోనియా గాంధీకి లేఖ రాశారు. వీరిలో మాజీ ముఖ్యమంత్రులు, మాజీ కేంద్ర మంత్రులు కూడా ఉన్నారు. పార్టీకి పూర్తి సమయాన్ని వెచ్చించగలిగే, సమర్థతగల నేత నాయకత్వం వహించాలని వీరు కోరారు. క్షేత్ర స్థాయిలో స్పష్టంగా, చురుగ్గా వ్యవహరించేవారు అవసరమని తెలిపారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీకి ఎన్నికలు నిర్వహించాలని, పార్టీ పునరుద్ధరణపై దృష్టిపెట్టే సంస్థాగత నాయకత్వ యంత్రాంగం అవసరమని తెలిపారు. మంగళవారం సోనియా గాంధీతో సమావేశమైన ఈ బృందం సభ్యుల్లో రాజ్యసభలో కాంగ్రెస్ పక్ష ఉప నేత ఆనంద్ శర్మ, లోక్‌సభ సభ్యుడు మనీశ్ తివారీ ఉన్నారు. రాబోయే రోజుల్లో మరికొందరు జీ-23 నేతలతో ఆమె సమావేశమయ్యే అవకాశం ఉంది. ఈ బృందంలోని నేతలతో మాట్లాడి, వారి సలహాలను స్వీకరించేందుకు అధిష్ఠాన వర్గం సుముఖంగా ఉన్నట్లు ఆ పార్టీ వర్గాలు చెప్తున్నాయి. పార్టీని బలోపేతం చేయడానికి, అంతర్గత విభేదాలను పరిష్కరించుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లు చెప్తున్నాయి. ఇదిలావుండగా, ఈ బృందం సభ్యులు మార్చి 16న స్పందిస్తూ, తాము కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. సమ్మిళిత, సమష్టి నాయకత్వం ఉండాలని, అన్ని స్థాయుల్లోనూ నిర్ణయీకరణ జరగాలని కోరుకుంటున్నామని చెప్పారు.

## పోలవరం పూర్తి చేస్తాం: జగన్

(మొదటి పేజీ తరువాయి)

చేస్తామని తెలిపారు. ఉక్కు సంకల్పంతో పోలవరం నిర్మాణం చేపడుతున్నామని అన్నారు. కేంద్రం సమకారంతో ఆర్అండ్ఆర్ పనులు వేగంగా పూర్తి చేస్తామని తెలిపారు. పోలవరం వద్ద వైఎస్సార్ విగ్రహం ఏర్పాటు చేస్తామని తెలిపారు. పోలవరం ప్రాజెక్టును వైఎస్సార్‌కు అంకితం చేస్తామని చెప్పారు. పోలవరం ప్రాజెక్టును తన తండ్రి వైఎస్సార్ ప్రారంభించారని ఆయన వారసుడిగా కచ్చితంగా ప్రాజెక్టును తాను పూర్తి చేస్తానని సీఎం వైఎస్ జగన్ తెలిపారు.

## 2024 అంత ఈజీ కాదు...?

(మొదటి పేజీ తరువాయి)

పూర్తిగా భిన్నంగా మారబోతుంది. గత ఎన్నికల్లో జగన్ పట్ల ప్రజల్లో సానుభూతి ఉంది. ఒంటరి వాడిని చేసి కేసులు పెట్టారన్న బాధ ప్రజల్లో ఉంది. పాదయాత్ర కూడా అందుకు తోడయింది. దీంతో వ్యక్తిగత ఇమేజ్ తోనే జగన్ 151 స్థానాలను పార్టీకి సాధించిపెట్టగలిగారు. ఈసారి ప్రజలకు దూరంగా ఉంటున్నారు.. కానీ ఈసారి వాటిలో ఏదీ పనిచేయని పరిస్థితి. ఐదేళ్లు అధికారంలో ఉండటంతో పాత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి ప్రజలు బేరీజు వేసుకుంటారు. ఈసారి సామాజికవర్గాల సమీకరణాలు కూడా పెద్దగా పనిచేయక పోవచ్చు. గంపగుత్తగా ఒకే సామాజికవర్గం నేరుగా జగన్ కు ఓటేసే అవకాశాలు కన్పించడం లేదు. ఆయన సొంత సామాజికవర్గంలోనూ అసంతృప్తి కనిపిస్తుంది. మొత్తం మీద జగన్ కు ఈసారి ఎన్నికలకు అంత సులువు కాదు. జగన్ కు శత్రువుల సంఖ్య పెరిగిందని మాత్రం ఖచ్చితంగా చెప్పవచ్చు.

## ఏపీకి కొత్తగా ఏడు ఈఎస్ఐ ఆసుపత్రుల మంజూరు

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర ప్రభుత్వం ఏపీకి నూతన ఈఎస్ఐ ఆసుపత్రులను మంజూరు చేయడంపై ఎంపీ నరసింహారావు స్పందిస్తూ.. ఆరోగ్య వసతుల లేమితో బాధపడుతున్న ఏపీ ప్రజలకు కేంద్రం మంజూరు చేసిన ఈఎస్ఐ ఆస్పత్రుల వల్ల ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. ఈ మేరకు ఆయన ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలియజేశారు.

## రైతుపై మాటల దాడి చేస్తున్న వైసీపీ

### న్యాయం కోసం రైతు పోరును దౌర్జన్యం అంటూ చిత్రీకరిస్తున్న వైసిపి



గుంటూరు.మార్చి 22. ప్రజాపాలన ప్రతినిధి :సమస్యల పరిష్కారానికి ప్రజల పక్షాన నిలిచి ప్రశ్నించే హక్కు ప్రతిపక్షానికి ఉంటుంది అని వినుకొండ మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు.కొనుగోలు చేసిన ధాన్యానికి బిల్లులు చెల్లింపుల్లో జాప్యం, ధాన్యం కొనుగోలు చేయక రైతులు ఇబ్బందులు, దళారీ వ్యవస్థ తో రైతులకు జరుగుతున్న నష్టాల సమస్యలపై గత కొంత కాలంగా రైతు సంఘాలు గళం విప్పి ఆందోళన చేపడుతున్నాయి. ప్రతిపక్ష నేత జీవీ ఆంజనేయులు అంటే అధికార పక్షానికి వెన్నులో వణుకే.. ధాన్యం రైతు పక్షాన నిలిచి బాధిత రైతులతో కలిసి ధాన్యం కొనుగోలు బిల్లులు చెల్లించాలని, ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కొచ్చర్ల %=దీఖ% వద్ద బాధిత రైతులతో ఆందోళన చేపట్టారు.మూడు నెలలు గడుస్తున్నా దాన్యం బిల్లులు పడని బాధిత రైతులతో కలిసి ఉద్యోగితో సమస్య పరిష్కారానికి ప్రతిపక్ష నేత ప్రశ్నిస్తే ఉండగా జీర్ణించుకోలేని వైసీపీ సర్పంచ్, వాలంటీరు అక్కడికి చేరుకుని రైతులను బెదిరించడంలి, ఆందోళణ కారులతో వాదనకు దిగడం, ప్రభుత్వ తప్పును కప్పిపుచ్చి ప్రజలు ఇచ్చిన అధికారంతో రాజ్యాంగ బద్ధంగా ఉన్న భావ ప్రకటన స్వేచ్ఛను హరిస్తూ దౌర్జన్యం చేయడమే కాక రైతు పక్షాన నిలిచిన ప్రతిపక్ష నాయకుడు లిజీ.వీ ఆంజనేయులు ఉద్యోగిపై దౌర్జన్యం అంటూ వైసీపీ దౌర్జన్యాన్ని దాట వేసేందుకు ఒక తప్పుడు ప్రచారం చేయడం దుర్మార్గం.వైసీపీ శక్తులు వ్యవహరిస్తున్న రైతు వ్యతిరేక విధానాన్ని ప్రజాస్వామిక వాదులు విశ్వసించరు. సమస్యల పరిష్కారానికి ప్రశ్నించిన వారిపై వైసిపి మాటల దాడులు, భౌతిక దాడులు మానుకోకపోతే ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయం.

## ప్రసన్న రామలింగేశ్వర స్వామి దేవస్థాన పాలక మండలి సభ్యునికి సన్మానం



వినుకొండ మార్చి 22(ప్రజాపాలన ప్రతినిధి):వినుకొండ పట్టణంలోని పాత మార్కెట్ వద్ద గల ప్రసన్న రామలింగేశ్వర స్వామి దేవస్థానం పాలక మండలి సభ్యులుగా ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన సంగెపు వెంకటేశ్వరరావుకు వినుకొండ కుమ్మర శాలివాహన సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. పట్టణంలోని శాలివాహన గల పినదేవర కుమ్మర్ల కళ్యాణమండపం నందు జరిగింది. ఈ కార్యక్రమంలో నూతనంగా నియమితులైన వెంకటేశ్వర్లు కు వినుకొండ కుమ్మర శాలివాహన సంఘం అధ్యక్షులు బొంకూరి రోశయ్య ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు దుశ్శాలువ పూలదండతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. అనంతరం సంగెపు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తనపై నమ్మకంతో దేవస్థాన పాలక మండలి సభ్యుడిగా తను నియమించిన చైర్మన్ కు దేవాదాయ శాఖ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## యువతలో క్రీడాస్ఫూర్తి నింపేందుకే సీఎం కప్ పోటీలు



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నందు జిల్లా స్థాయి సీఎం కప్ ఫుట్ బాల్ టోర్నమెంట్ పోటీలు మంగళ వారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. జ్యోతి ప్రజ్వలన చేసి ఎమ్మెల్యే మల్లాది విష్ణు పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు, ఫుట్ బాల్ ఆడి వారిలో ఉత్తేజాన్ని నింపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల బడ్జెట్ లో క్రీడా రంగానికి చేసిన కేటాయింపులే ఇందుకు నిదర్శనమన్నారు. క్రీడల ద్వారా యువత అనేక ఉద్యోగావకాశాలు పొందే అవకాశముంటుందన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఉద్యోగాలలో క్రీడాకారులకు 2 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ.. జీవో నెం. 74 ని కూడా తీసుకురావడం జరిగిందన్నారు. కృష్ణా జిల్లా అంటేనే క్రీడాకారులకు పుట్టినిల్లు అని ఈ సందర్భంగా మల్లాది విష్ణు అభివర్ణించారు. వారి స్ఫూర్తితో యువత క్రీడలలో విజయాలు సాధించాలన్నారు. క్రీడాకారులకు కావలసిన సదుపాయాలన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వం, నగర పాలక సంస్థ సహకారంతో సమకూర్చడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ అవకాశాలను సద్వినియోగపరచుకొని క్రీడాకారులు అద్భుతాలు సృష్టించాలని ఆకాంక్షించారు. మన రాష్ట్రానికి మంచి పేరు తెచ్చే క్రీడాకారులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ కార్పొరేటర్లు కుక్కల అనిత, పెనుమత్స శిరీష సత్యం, చీఫ్ కోచ్ శ్రీనివాస్, జిల్లా కోచ్ రవికుమార్, మురళీకృష్ణంరాజు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన రుడా చైర్మన్ మేడపాటి షర్మిళ రెడ్డి



రాజమహేంద్రవరం సిటీ: ప్రజాపాలన ప్రతినిధి:రాజమహేంద్రవరం స్థానిక ఆవ రోడ్ 16 వ వార్డ్ వీరభద్రనగర్ నందు డాక్టర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల వద్ద ముఖ్యఅతిథిగా రుడా చైర్ పర్సన్ మేడపాటి షర్మిళ రెడ్డి పాల్గొని ఆరోగ్య హాస్పిటల్ ఎమర్జెన్సీ మరియు మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ వారి సహకారం తో ఉచిత వైద్య శిబిరం ప్రారంభించారు.షర్మిళ రెడ్డి మాట్లాడుతూ ఉచితంగా నిర్వహించే వైద్య శిబిరాలు ప్రజలు అందరూ ఉపయోగించుకోవాలి అని,వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్న నిర్వహకులని అభినందించారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు నరవ గోపాలకృష్ణ ,బి.సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ పాలిక శ్రీను,16 వ వార్డ్ మాజీ కార్పొరేటర్ కీలపర్తి శ్రీను మరియు తదితరులు పాల్గొన్నారు.

## కొప్పుకొండ భూములు పేదలకు పంచాలి



వినుకొండ మార్చి 21 (ప్రజాపాలన ప్రతినిధి): కొప్పు కొండ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని నిమ్నజాతుల సొసైటీ సభ్యులకు, ఆ ప్రాంత పేదలకు పంపిణీ చేయాలని కౌలు రైతు సంఘం రాష్ట్ర నాయకులు వై. రాధాకృష్ణ మూర్తి డిమాండ్ చేశారు. సోమవారం కొప్పు కొండ ఆక్రమణ భూములను సిపిఎం నాయకులు సందర్శించారు. నడిగడ్డ గ్రామం దళితవాడలో పేదలను కలిసి విచారించారు. ఈ సందర్భంగా వినుకొండ సిపిఎం కార్యాలయంలో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ సుమారు 300 ఎకరాలు ప్రభుత్వ భూములను కొందరు ఆక్రమించుకొని అక్రమంగా చేపల చెరువులు గా మార్చడం జరిగిందన్నారు. మండలంలో సుమారు ఏడు దశాబ్దాల క్రితం నిమ్నజాతుల సొసైటీకి ప్రభుత్వం డీకే పట్టాలు ఇవ్వటం జరిగిందని, సుమారు 7 ఏళ్ల క్రితం కొందరు భూములను ఆక్రమించుకుని అనధికారికంగా చేపల చెరువులుగా మార్చి దళితులకు న్యాయం చేయడం జరిగిందన్నారు. నాడు సిపిఎం పార్టీ ఆ ప్రాంతాన్ని సందర్శించి బాధిత పేద రైతులతో మాట్లాడి ప్రభుత్వం భూముల ఆక్రమణలు తొలగించి పేద రైతులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేయడం జరిగిందన్నారు. ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న వైసిపి ప్రభుత్వ భూముల ఆక్రమణలు తొలగించి పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగిందన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్నా భూముల ఆక్రమణ తొలగింపుపై స్పష్టత లేదన్నారు. కొప్పు కొండ అక్రమ చేపల చెరువు కట్టలను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు చొరవతో రెవెన్యూ అధికారులు చెరువు కట్ట ను తొలగించడం జరిగిందన్నారు. పూర్తిస్థాయిలో ఆక్రమణలు తొలగించి పేదలకు పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా పశ్చిమ కార్యవర్గ సభ్యులు కే. హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ కొప్పు కొండ ప్రభుత్వ భూముల అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టి పేద ప్రజలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. చెరువు పోరంబోకు, అసైన్డ్ భూములు, నిమ్నజాతుల సొసైటీ భూములు, దేవాదాయ భూములను ఆక్రమించారని అన్నింటినీ సమగ్ర సర్వే చేసి ఆక్రమణలు తొలగించి పేదలకు పంపిణీ చేయాలన్నారు. మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు బినామీలు అంటూ వస్తున్న ఆరోపణలు సరికాదని, ఆక్రమణదారులు టిడిపి నాయకులని అన్నారు. కార్యక్రమంలో పంది అంజయ్య, వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

## అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని తేదేపా నాయకుల డిమాండ్




సత్తెనపల్లి ప్రజా పాలన ప్రతినిధి : సత్తెనపల్లి మెయిన్ రోడ్డు లోని వావిలాల షాపింగ్ కాంప్లెక్స్ సెట్ బ్యాక్ స్థలంలో నిర్మించిన అక్రమ కట్టడాన్ని తక్షణమే తొలగించాలని డిమాండ్ చేస్తూ సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు ఈరోజు అక్రమ కట్టడం ముందు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సత్తెనపల్లి పట్టణంలో అక్రమ నిర్మాణాలకు అధికారులు ప్రాధాన్యత ఇస్తున్నట్లుగా కళ్లకు స్పష్టంగా కనిపిస్తోంది దానికి నిదర్శనం వావిలాల కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న అక్రమ కట్టడమే, సామాన్యులు ఇల్లు కట్టుకుంటే వచ్చి హడావిడి చేసే అధికారులు అధికార పార్టీ నాయకుల ప్రోద్భలంతో ప్రభుత్వ స్థలాల్లో అధికారులే అక్రమ కట్టడాలు కట్టడం సరైన పద్ధతి కాదని తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు, అనంతరం మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి అక్కడ ఉన్న డీఈ గారికి అక్రమ కట్టడాలు కూల్చివేయాలని కోరుతూ వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నరసరావుపేట పార్లమెంటు తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు సయ్యద్ పెద కరిముల్లా, నరసరావుపేట పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి పూజల వెంకట కోటయ్య, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్ వలి, రాజుపాలెం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అంచుల నరసింహారావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆతుకూరి నాగేశ్వరరావు, ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ మాజీ డైరెక్టర్ రాంబో బుడే, మాజీ కౌన్సిలర్ పున్నయ్య నాయక్, కొమెరపూడి పాలకేంద్రం అధ్యక్షులు యర్రా వెంకటేశ్వరరావు, భీమవరం మాజీ సర్పంచ్ కొల్లు రామ మల్లేశ్వరరావు, గుర్రం వెంకటేశ్వరరావు, పురుషోత్తం నాయక్, పోతుగంటి నరసింహారావు, మద్దిగుంట నరసింహారావు, షేక్ మీరా హుస్సేన్, కల్లూరి చంద్ర శేఖర్, గాలి ఆంజనేయులు, దేవుళ్ళ జగన్నాథం, స్టార్ సుభాని, తదితరులు పాల్గొన్నారు.

## జీవమనుగడకు నీరే ఆధారం: ఆర్. కె. దుర్గ పద్మజ రాష్ట్ర అధ్యక్షులు రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ.



నరసరావుపేట.మార్చి 22. ప్రజాపాలన ప్రతినిధి : వరల్డ్ వాటర్ డే సందర్భంగా రోడ్డు సేఫ్టీ స్వచ్ఛంద సంస్థ తరుపున ప్రజల్లో నీటి అవసరం గురించి అవగాహన కలిపించాము అని ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు ఆర్. కె. దుర్గ పద్మజ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవ మనుగడ నీటిమీదే ఆధారపడి ఉంది అని,రాబోయే కాలంలో ప్రపంచంలో నీటి సమస్య ఏర్పడే అవకాశం ఉందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని మనము నీటి పొదుపు పై దృష్టి పెట్టాలి అని, అందులో భాగంగానే నీరు అవసరం మేరకే తీసుకోవాలి అని ఉదాహరణకు ఫంక్షన్లలో నీరు సగం మాత్రమే తాగి మిగిన నీరు పడవేయడం మా యన్. జి. ఓ గమనించింది అని ఇటువంటి వి నివారించాలి అని కొన్ని ప్రాంతాల్లో ప్రజలు త్రాగునీరు కోసం ఎంతో దూరం వెళుతున్న అంశము కూడా మేము గమనించాము అని పేర్కొన్నారు. పశువుల పక్షులు కూడా తీవ్ర మంచినీటి ఎద్దడి ని ఎదుర్కొన్నాయి అని, 2019 తరువాతే మన రాష్ట్రంలో జలాశయాలు నిండి, భూగర్భ జలాలు పెరిగాయి అని,ఈ రాష్ట్రంలో ఎక్కడా కూడా నీటి సమస్య లేదు అని.ఏది ఏమైనా ప్రజలు నీటిని పొదుపుగా వాడాలి అని పేర్కొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ అండ్ కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం రాష్ట్ర కార్యదర్శి ఉద్దె.మద్దిలేటి




విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : దాసరి భవన్ సిపిఐ రాష్ట్ర ఆఫీస్ కార్యాలయం దగ్గర ఏపీ బిల్డింగ్ అండ్ కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న నాయకులను అక్రమంగా పోలీసులు ఈడ్చుకుంటూ వెళ్లి అరెస్టు చేయడం జరిగింది.ఏఐటీయూసీ అనుబంధం రాష్ట్ర కార్యదర్శి ఉద్దె.మద్దిలేటి మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఛలో విజయవాడ కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో ఈ ఉద్యమాన్ని నిర్వీర్యం చేయడానికి ప్రభుత్వం కార్మిక సంఘం నాయకులను గృహనిర్బంధం చేయడం ,పోలీస్ స్టేషన్లకు పిలిపించుకోవడం సంతకాలు చేయించుకోవడం చాలా బాధాకరమన్నారు. గతంలోని టిడిపి రాష్ట్ర ప్రభుత్వం, ప్రస్తుతం జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం సంక్షేమ బోర్డు నిధులను పక్కదారి పట్టించి కార్మికులను మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు ఖర్చు చేసిన సంక్షేమ బోర్డు బోర్డు నిధులను సంక్షేమ బోర్డు లో జమ చేయాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో అరెస్టు చేసిన వారిలో కడప జిల్లా నాయకులు గాలి చంద్ర, ఏసోబ్, సంపత్, మహ్మద్ షరీఫ్,పి.రవి, రామాంజినేయులు, మహ్మద్ హుస్సేన్, ఆదినారాయణ,తోపాటు వందలాది మంది కార్మికులును అరెస్ట్ చేసి స్టేషన్ తరలించారు.

## నరసరావుపేట జిల్లాకు "మహాకవి గుఱ్ఱం జాషువా"జిల్లాగా నామకరణం చెయ్యాలి



వినుకొండ మార్చి 21(ప్రజాపాలన ప్రతినిధి): వినుకొండలో అఖిలపక్ష, నాయకత్వములో నూతనంగా ఏర్పడనున్న.. నరసరావుపేట జిల్లాకు "మహాకవి గుఱ్ఱం జాషువా"జిల్లాగా నామకరణం చెయ్యాలని,ఈ నెల 23 న తలపెట్టిన "చలో అసీంబ్లీ" కార్యక్రమాన్ని జయప్రదం చెయ్యాలని కోరుచు,జరిగిన రాస్తారోకో నిరసన ర్యాలీ లో పాల్గొన్న %దీప్రా% జిల్లా ఇంచార్జ్ శ్రీ నెరేళ్ల రాజు మరియు అన్ని రాజకీయపార్టీలు,MRPS,BC సంక్షేమ సంఘం,మాల మహానాడు,గిరిజన ఐక్యవేదిక తదితరులు పాల్గొన్నారు.

## వాగ్దేవి విద్యాసంస్థల అధినేత రాయల శీనుకి మాతృవియోగం



నరసరావుపేట.మార్చి 22. ప్రజాపాలన ప్రతినిధి :నరసరావుపేట పట్టణానికి చెందిన వాగ్దేవి విద్యాసంస్థల అధినేత రాయల శ్రీను గారి మాతృమూర్తి నాగేంద్రమ్మ నిన్న రాత్రి కన్నుమూశారు.విషయం తెలుసుకున్న నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు వారి స్వగృహానికి వెళ్లి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.రాయల శ్రీను కుటుంబ సభ్యులను పరామర్శించారు.రాయల శ్రీను మాతృమూర్తి నాగేంద్రమ్మ మృతికి సంతాపం తెలియజేసి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఆమె మృతి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు.డా.చదలవాడ వెంట టీడీపీ నాయకులు పార్లమెంట్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్ట కిరణ్, కొల్లి బ్రహ్మయ్య,వాసిరెడ్డి రవి,బడే బాబు,రఫీ,బాషా,డా.లక్కిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి,సల్మాన్ తదితరులు ఉన్నారు.

## మృతదేహాలకు నివాళులు అర్పించిన శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



నరసరావుపేట.మార్చి 22. ప్రజాపాలన ప్రతినిధి :లిరొంపిచర్ల మండల దేచవరం సమీపంలో నిన్న జరిగిన రోడ్డు ప్రమాదంలో విప్పర్ల గ్రామానికి చెందిన మల్లవరపు ఏసు, పేరుపోగు చిన్న ఏసు మృతి చెందారు. విషయం తెలుసుకున్న శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మంగళవారం. ఉదయం విప్పర్ల గ్రామానికి వెళ్లి వారి మృతదేహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మృతుల కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ప్రమాదంలో గాయపడిన వారి పరిస్థితి గురించి కూడా ఎప్పటికప్పుడు వాకబు చేస్తున్నట్లు తెలిపారు. మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. మిర్చి కోతలకు వెళ్ళే కూలీలు, రైతులు పరిమితికి మించి ఆటోలలో ప్రయాణం చేయవద్దని విజ్ఞప్తి చేశారు.


"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేద్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.
ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

1. డాక్టర్ కె వరప్రసాద్, రిటైర్డ్ ప్రిన్సిపల్, స్నేహ క్లబ్ గవర్నర్,బాపట్ల, Rs 1,000/-
2. మండే ప్రభాకర్ రావు, జడ్పీ స్కూల్ అసిస్టెంట్, బాపట్ల, Rs 1,000/-
3. గోగులముడి మరియన్న, హైదరాబాద్ Rs 1,000/-
4. జి రవి, మౌలాలి, హైదరాబాద్ Rs 2,000/-
5. దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మంథని నియోజక వర్గ శాసనసభ్యులు మరియు మాజీ మంత్రి (తండ్రి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ స్పీకర్ కీర్తిశేషులు శ్రీపాద రావు జ్ఞాపకార్థం) Rs 50,000/-

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9110795033

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

# ప్రజాపాలన

**సంపాదకీయం**


బుధవారం 23, మార్చి 2022


# ఈ అవినీతికి అంతమెప్పుడు?


అంతర్జాతీయంగా ప్రసిద్ధి పొందిన భారతీయ నౌకా నిర్మాణ సంస్థ ఎబిజి షిప్‌యార్డ్. గత 16 సంవత్సరాలలో ఈ సంస్థ 165 నౌకలను నిర్మించింది. వీటిలో 46 ఓడలను ఎగుమతి చేసింది. అయితే 2008 ప్రపంచ ఆర్థిక మాంద్యం ఈ భారతీయ కంపెనీ అదృష్ట రేఖను దాదాపుగా చెరిపివేసింది. కొత్త నౌకలకు డిమాండ్ తగ్గిపోయింది. ఎబిజి క్రమంగా నష్టాలలోకి జారిపోయింది. ఈ కంపెనీ తీసుకున్న రుణాలను నికర నిరర్థక ఆస్తులుగా 2013లో వివిధ బ్యాంకులు ప్రకటించాయి. ఎబిజి పాల్పడిన అక్రమాలను నిర్ధారించి బహిర్గతం చేసేందుకై ఫోరెన్సిక్ ఆడిట్ (న్యాయసంబంధి లెక్కల తనిఖీ)కు ఆదేశించాలని రుణదాత బ్యాంకులు 2018లో మాత్రమే నిర్ణయం తీసుకున్నాయి. గ్లోబల్ కన్సల్టెన్సీ సంస్థ ఎర్నెస్ట్ అండ్ యంగ్ (ఇవై)ని ఫోరెన్సిక్ ఆడిటర్‌గా నియమించారు. ఆ సంస్థ తన నివేదికను 2019 జనవరిలో నివేదించింది. భారీ అవకతవకలు, కుంభకోణం చోటు చేసుకున్నాయని ఆ నివేదిక స్పష్టంగా వెల్లడించింది. ఆసక్తికరమైన విషయమేమిటంటే ఇవై నివేదిక అందిన తరువాత కూడా లీడ్ బ్యాంక్ ఐసిఐసిఐ మౌనంగా ఉండిపోయింది. ఎలాంటి చర్యకు పూనుకోలేదు.%రుణదాత బ్యాంకులలో ఒకటైన ఎస్‌బిఐ (స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) తన మొదటి ఫిర్యాదును 2019 నవంబర్‌లో చేసిందిబీ రెండో ఫిర్యాదును మొదటి ఫిర్యాదు అనంతరం 8 నెలలకు 2020 ఆగస్టులో చేసింది. రెండో ఫిర్యాదు చేసిన ఏడాది అనంతరం 2021 ఆగస్టులో సిబిఐ దర్యాప్తునకు ఆదేశించారు. ఎబిజికి ఇచ్చిన రుణానికి ప్రాథమిక బాధ్యత వహించాల్సిన లీడ్ బ్యాంక్ ఐసిఐసిఐ మౌనంగా ఉండిపోవడమే కాకుండా ఎస్‌బిఐ సైతం ఇవై నివేదిక అందిన రెండున్నర సంవత్సరాలకు గానీ చర్యలకు పూనుకోలేదనేది స్పష్టమయింది. మరింత ముఖ్యమైన విషయమేమిటంటే ఐసిఐసిఐ ఇతర బ్యాంకుల అంతర్గత, బాహ్య ఆడిటర్లు ఎవరూ ఎబిజి నష్టాల్లో కూరుకుపోతున్న విషయాన్ని 2013 నుంచి 2019 దాకా కనిపెట్టలేకపోయారు. ఎబిజికి రుణాలు ఇచ్చిన ప్రధాన బ్యాంకులు అన్నీ ప్రభుత్వ రంగ బ్యాంకులే. ఐసిఐసిఐ బ్యాంకుతో పాటు ఎస్‌బిఐ, ఐడిబిఐ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ మొదలైన 28 బ్యాంకులు ఎబిజికి రూ.22,842 కోట్ల మేరకు రుణాలిచ్చాయి. ఐసిఐసిఐ బ్యాంక్ 2018లో అప్రతిష్ఠపాలయింది. ఆ బ్యాంక్ సీఈఓ చందా కొచ్చర్ మనీ లాండరింగ్ (అక్రమ మార్గాల ద్వారా సంపాదించిన డబ్బును చెలామణీలోకి తీసుకురావడం)కు పాల్పడినట్టు ఆరోపణలు వచ్చాయి. ఆమె భర్త దీపక్ కొచ్చర్‌కు విడియోకాన్ కంపెనీతో వ్యక్తిగత సంబంధాలు ఉన్నాయి. ఆ కంపెనీకి ఐసిఐసిఐ బ్యాంక్ భారీ రుణాలను మంజూరు చేసింది. ఈ వ్యవహారంలో సీఈఓ చందా కొచ్చర్ నిబంధనలకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకున్నారని రుజువయింది. దీంతో ఆమెను సీఈఓ బాధ్యతల నుంచి తొలగించారు. ఈ కుంభకోణం కారణంగా ఎబిజిపై ఐసిఐసిఐ బ్యాంకు సకాలంలో తగు చర్యలు చేపట్టలేకపోయిందని పలువురు భావిస్తున్నారు.బ్యాంకు అధికారులు రుణాలు తీసుకున్నవారితో ఈ విధంగా కుమ్మక్కవడం ప్రభుత్వరంగ బ్యాంకులలో సాధారణమైపోయింది. బ్యాంకుల ప్రయోజనాల కంటే తమ వ్యక్తిగత ప్రయోజనాలకే ప్రాధాన్యమివ్వడం వల్లే కుంభకోణాలు చోటుచేసుకుంటున్నాయనడంలో సందేహం లేదు. ఒక కంపెనీకి రూ.2000 కోట్లు రుణం మంజూరు చేసినందుకుగాను ప్రభుత్వరంగ బ్యాంకు సిఇఓ రూ.20 కోట్లు లంచం తీసుకునే అవకాశముంది. బ్యాంకు రూ.2000 కోట్లు కోల్పోతుండగా ఆ సిఇఓ రూ.20 కోట్ల లబ్ధి పొందుతాడు. ప్రభుత్వరంగ బ్యాంకు సిఇఓ ఒకరు ఏడాదికి రూ.2 కోట్ల వేతన భత్యాలు పొందుతాడు. బ్యాంకు మంజూరు చేసిన రూ.2000 కోట్ల రుణానికి రూ.20 కోట్ల మేరకు లంచం తీసుకోవడమంటే పది సంవత్సరాల వేతన భత్యాల మొత్తాన్ని ఒకేసారి ఆర్జించడమవుతుంది. ప్రైవేట్ బ్యాంకులలో పరిస్థితి మౌలికంగా భిన్నమైనది. ఇక్కడ ప్రైవేట్ బ్యాంకుల యజమాని ప్రయోజనాలు, ఆ బ్యాంకు ప్రయోజనాలు ఒకే విధంగా ఉంటాయి. వాటి మధ్య అవినాభావ సంబంధముంటుంది. ప్రైవేట్ బ్యాంకు లాభనష్టాలు ఇంచు మించు ఆ బ్యాంకు యజమాని లాభనష్టాలతో సమానంగా ఉంటాయి.ఒక కంపెనీకి, అందునా ఆర్థిక స్థితిగతులు సజావుగా లేవని భావిస్తున్న వ్యాపార సంస్థకు రూ.2000 కోట్ల రుణం మంజూరు చేసేందుకుగాను ఏ ప్రైవేట్ బ్యాంక్ యజమానీ రూ.20 కోట్లు లంచంగా తీసుకోడు. అలా తీసుకోవడం జరిగేతే అనివార్యంగా రూ.1980 కోట్లు నష్టపోవలసి ఉంటుంది. బ్యాంకు ప్రయోజనాల కంటే స్వలాభాన్ని చూసుకోవడం వల్లే ప్రభుత్వరంగ బ్యాంకుల సిఈఓలు దివాలా అంచున ఉన్న కంపెనీలకు సైతం భారీ రుణాలు మంజూరు చేయడం కొనసాగుతోంది. ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వరంగ బ్యాంకుల్లో కుంభకోణాలు చోటుచేసుకోవడంలో ఆశ్చర్యమేముంది? గత కొద్ది సంవత్సరాలుగా ఈ తరహా కుంభకోణాలు మరింతగా పెరిగిపోయాయి. రాబోయే సంవత్సరాలలో కూడా అవి అదేవిధంగా చోటుచేసుకుంటాయనడంలో సందేహం లేదు. ఈ వాస్తవాల దృష్ట్యా ప్రభుత్వరంగ బ్యాంకులు అన్నిటినీ ప్రైవేటీకరణ చేయవలసిన సమయం ఆసన్నమయింది. ప్రభుత్వం సాహసోపేతమైన చర్యలు చేపట్టితీరాలి. ఒక్క ఎస్‌బిఐని మినహా మిగతా ప్రభుత్వరంగ బ్యాంకులు అన్నిటినీ ప్రైవేటీకరించి తీరాలి. దేశవ్యాప్తంగా బ్యాంకులకు క్లియరింగ్ హౌసెస్ సేవలకు గాను ఎస్‌బిఐని ఉపయోగించుకోవాలి. అప్పుడు మాత్రమే ప్రభుత్వరంగ బ్యాంకులలో అవినీతిని ప్రక్షాళన చేయడం సాధ్యమవుతుంది. ప్రభుత్వరంగ బ్యాంకులలో పెరిగిపోయిన నిరర్థక ఆస్తులకు సీఈఓలను బాధ్యులను చేయడం కాకుండా ఆ బ్యాంకులలో అవినీతిని కూకటివేళ్లతో పెకలించివేసేందుకు ప్రభుత్వం దృఢసంకల్పంతో చర్యలు చేపట్టాలి. ఐసిఐసిఐ కుంభకోణంలో చందా కొచ్చార్ సీఈఓ బాధ్యతల నుంచి తొలగించినట్టు ప్రభుత్వరంగ బ్యాంకుల సీఈఓలను తొలగించినంత మాత్రాన అసలు లక్ష్యం నెరవేరదు. కొచ్చర్‌ను తొలగించిన తరువాత ఐసిఐసిఐ బ్యాంకు ఎబిజికి భారీ రుణాలు ఇవ్వలేదూ?

# కశ్మీరీయత్‌ను ఔదలదాల్చిన బీజేపీ

భారతదేశం కశ్మీర్‌ను ఎంత ప్రేమిస్తున్నదో 'కశ్మీర్ ఫైల్స్' సినిమా అద్భుత విజయం చూసిన వారికి అర్థమవుతోంది. ఈ సినిమాలో అభిమాన సంఘాలున్న కథానాయకులు లేరు. ఉత్తుత్తి ఫైట్లతో వందమందిని ఒకరే తుక్కుతుక్కుగా కొట్టే సన్నివేశాలు లేవు. ఉన్నదల్లా కొన్ని దశాబ్దాలుగా స్రవిస్తున్న నెత్తురూ, కన్నీళ్లు, తమ భూమి నుంచి తాము వేరువడి చెల్లాచెదురై జీవిస్తూ, మరణిస్తూ ఉన్న అభాగ్యుల హృదయ విదార గాథ. మొత్తం సినిమాలో ఎక్కడా అవాస్తవాలు లేవు, జరిగిన సంఘటనలేవీ ఎవరో సృష్టించినవి కావు. చరిత్ర పుటల్లో నమోదైన ఘాతుకాలు మాత్రమే. అందుకే భారత ప్రజలు ఈ సినిమాను హత్తుకున్నారు. ఈ సినిమాలో కశ్మీర్ చరిత్ర ఉన్నది. కశ్మీర్ విషయంలో నెహ్రూతో పాటు కాంగ్రెస్ నేతలు పాల్పడిన ఘోరమైన తప్పిదాలున్నాయి. కశ్మీర్ పండితులకు, హిందువులకు తమ స్వంత దేశంలో రక్షణ కల్పించలేకపోయిన ప్రభుత్వ అసమర్థ విధానాలున్నాయి. హంతకులు, ఉగ్రవాదులను చర్చలకు ఆహ్వానించి నెత్తిన కెత్తించుకున్న నేతల దుర్మార్గ స్వభావమూ మనకు అర్థమవుతుంది, సీమాంతర ఉగ్రవాదాన్ని రెచ్చగొడుతున్న పొరుగు దేశమైన పాకిస్థాన్‌ను అడ్డుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వాల భీరత్వమూ మనకు కనపడుతుంది. కశ్మీర్‌లో ఉగ్రవాదులను స్వాతంత్ర్యం కోసం పోరాడే శక్తులుగా చిత్రిస్తూ భారతీయ యువత మనసులను కలుషితం చేయాలనుకునే కుహనా లౌకిక వాదులు, వామపక్షీయుల బూటకపు కుతంత్రాలూ మనకు అవగతమవుతాయి.తొలి ప్రధాని నెహ్రూ కశ్మీర్ విషయంలో ఘోర తప్పిదాలకు పాల్పడ్డారు. ప్రధాని పదవి చేపట్టే ఆతురతలో చివరి గవర్నర్ జనరల్ మౌంట్ బాటెన్ కశ్మీర్ ప్రతిపత్తిని వివాదం చేసన్తాన్నా నెహ్రూ విస్మరించారు. భారతదేశం నుంచి వెళ్లిపోతున్న ఒక వలస శక్తి ప్రతినిధి ఒత్తిడికి గురయ్యారు. మౌంట్ బాటెన్‌కూ నెహ్రూ మధ్య ఉన్న అవగాహన ప్రకారమే భారత విభజన జరిగి కశ్మీర్ సమస్య ఉత్పన్నమయ్యేందుకు కారణమైంది. జనరల్ కరియప్ప అభ్యంతరాలు చెబుతున్నా వినకుండా తిరుగుబాటుదారులపై కాల్పుల






విరమణను ప్రకటించారు. దాని వల్ల కశ్మీర్‌లో మూడో వంతు భారతదేశం కోల్పోయింది. ఉప ప్రధాని సర్దార్ పటేల్ వ్యతిరేకించినప్పటికీ నెహ్రూ కశ్మీర్ అంశాన్ని ఐక్యరాజ్యసమితికి నివేదించారు. కశ్మీర్‌కు ఆర్టికల్ 370 అధికరణ ద్వారా ప్రత్యేక ప్రతిపత్తి కల్పించి దాన్ని భారతదేశంలో అంతర్భాగం చేయకుండా త్రిశంకు స్వర్గంలో వ్రేళ్లాడ దీసిన ఘనత నెహ్రూకు దక్కుతుంది. భారత్‌లో కశ్మీర్‌ను విలీనం చేసేందుకు ప్లెబిసైట్‌కు హామీ ఇచ్చింది కూడా నెహ్రూయే. 1953లో షేక్ అబ్దుల్లాతో ఒప్పందం చేసుకుని కశ్మీర్‌పై పూర్తి హక్కులు ధారాదత్తం చేసింది ఆయనే. 563 సంస్థానాలు భారత్‌లో విలీనం కావాల్సి ఉండగా 562 సంస్థానాల విలీనాన్ని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్‌కు అప్పగించి, కేవలం కశ్మీర్‌ను విలీనం చేసే బాధ్యతను నెహ్రూ స్వీకరించారు. నిజానికి కశ్మీర్ బాధ్యతను కూడా పటేల్‌కు అప్పగించి ఉంటే ఇవాళ కశ్మీర్ విషయంపై చర్చే ఉండేదే కాదు. షేక్ అబ్దుల్లాతో తన స్నేహం రీత్యానే నెహ్రూ కశ్మీర్‌కు అన్యాయం చేశారన్నది, పాక్ కశ్మీర్‌లో కొంత భాగం ఆక్రమించిందన్నది చరిత్ర పుటల్లో నమోదైంది. తొలుతే కశ్మీర్‌లో పాక్ చొరబాటుదారుల్ని పూర్తిగా నిర్మూలించి ఉంటే, యుద్ధాన్ని ఒకేసారి ముగించేందుకు ప్రయత్నించి ఉంటే, ఐక్యరాజ్యసమితికి సమస్యను నివేదించకుండా ఉంటే, సైనిక ఆధిపత్యం ఉన్నప్పటికీ కాల్పుల విరమణకు అంగీకరించి ఉంటే, 370 అధికరణను ప్రవేశపెట్టకుండా ఉంటే కశ్మీర్ ఉగ్రవాదులకు, వేర్పాటువాదులకు అడ్డాగా మారేది కాదు. ప్రజల మధ్య మానసిక అడ్డుగోడలు ఏర్పడేవి కావు, పాక్ నిరంతరం ఆజ్యం పోసేందుకు వీలు ఉండేది కాదు.భారతీయ జనతా పార్టీ అస్తిత్వం, మూలాలు కశ్మీర్‌లో ఉన్నాయి. బిజెపికి జమ్ము కశ్మీర్ కేవలం భారత్‌లో అంతర్భాగం మాత్రమే కాదు, ఒక అస్తిత్వం కూడా. 1953లోనే భారతీయ జనసంఘ్ కాన్పూర్ సదస్సులో జమ్ము కశ్మీర్‌ను భారత్‌లో విలీనం చేసేందుకు ఉద్యమాన్ని చేపట్టాలని నిర్ణయించింది. శ్యాంప్రసాద్ ముఖర్జీ, ప్రేమ్‌నాథ్ డోగ్రా ప్రజా ఉద్యమాన్ని ప్రారంభించారు. 'ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రదాన్, ఔర్ దో నిషాన్ నహీ చలేగీ, నహీ చలేగీ' (ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలా? ఇద్దరు ప్రధానమంత్రులా? రెండు జాతీయ పతకాలా? చెల్లదు కాక చెల్లదు) అన్న నినాదాన్ని చేపట్టింది. చాలా సంవత్సరాల పాటు జమ్ము కశ్మీర్ భూభాగంలో ఎక్కడా మన త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయలేకపోయేవారం. ఏ భారతీయుడూ ప్రత్యేక అనుమతి లేకుండా ఆ రాష్ట్రంలో ప్రవేశించలేకపోయేవారు. సుప్రీంకోర్టు, ఎన్నికల కమిషన్, కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్‌కు కానీ చివరకు రాష్ట్రపతికి గానీ ఎలాంటి అధికారం ఉండేది కాదు. కశ్మీర్‌లో పర్మిట్ లేకుండా ప్రవేశించారన్న ఆరోపణతోనే 1953 మే 11న డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీని అరెస్టు చేశారు. నిర్బంధంలోనే ఆయన అనుమానాస్పద స్థితిలో మరణించారు. ఆయన మరణంపై విచారణ కమిషన్ నియమించాలన్న డిమాండ్‌ను నెహ్రూ ప్రభుత్వం పట్టించుకోలేదు. విచిత్రమేమంటే కశ్మీర్‌లో స్వతంత్ర పోరాటం జరుగుతున్నదనే వారు కశ్మీర్ చరిత్రను లెక్కచేయరు, కాంగ్రెస్ విధానాల వల్ల అక్కడ ఉగ్రవాదం పెచ్చరిల్లిందని అంగీకరించరు. లక్షలాది మంది కశ్మీరీ పండితులపై అమలు చేసిన దారుణాలను విమర్శించబోరు. పాకిస్థాన్ నుంచి ఉగ్రవాదులకు లభిస్తున్న ఆర్థిక, ఆయుధాల మద్దతును పట్టించుకోరు. ఉగ్రవాదులు హింసాకాండకు, హత్యలకు, విధ్వంసాలకు పాల్పడడాన్ని విమర్శించకుండా వారితో పోరాడుతున్న భారతీయ సైనికులను మాత్రమే వారు నిందిస్తారు. కశ్మీరీ పండితులు ఏం పాపం చేశారని వారిని ఊచకోత కోశారు? 370 అధికరణ రద్దు ద్వారా కశ్మీర్ విషయంలో ఎలాంటి రాజీ లేదని ప్రపంచానికి సంకేతాలు పంపిన భారతీయ జనతా పార్టీ ఇలాంటి విచ్ఛిన్నకరశక్తుల ప్రచారాన్ని పూర్తిగా విస్మరిస్తుంది. భారతీయ అస్తిత్వాన్ని నిలబెడుతుంది. చెరిగిపోయిన కశ్మీరీ పూర్వవైభవాన్ని పునరుద్ధరించడమే, కశ్మీరీ పండితుల కుటుంబాలు మళ్లీ ఆనందంతో తమ జన్మభూమిలో నివసించేందుకు వాతావరణాన్ని కల్పించడమే నరేంద్రమోదీ సారథ్యంలో బిజెపి ఎంచుకున్న లక్ష్యం. అన్నిటికంటే ముఖ్యంగా కశ్మీరీయత్‌కు బీజేపీ అమిత ప్రాధాన్యత నిస్తుంది. అదే శైవమతం, బౌద్ధం, ఇస్లాం మేళవించిన సంస్కృతి. కశ్మీరీ మహాకవయిత్రి లల్లేశ్వరి వారధిగా నిలిచిన సంస్కృతి. ఈ సంస్కృతిని గౌరవించినవారికే భారత ప్రజల ఆదరాభిమానాలు వెల్లువలా లభిస్తాయి. ఇవాళ భారత దేశంలో బిజెపి విజయం వెనుక ఉన్న ప్రజాబలం రహస్యం ఇదే.

# తప్పుల... అప్పుల... కుప్ప

కప్పు టీ వంద రూపాయలు... కోడిగుడ్డు 35 రూపాయలు... కిలో చికెన్ వెయ్యి రూపాయలు... పచారీ కొట్ల దగ్గర క్యూలు... రోజూ ఏడెనిమిది గంటల విద్యుత్ కోతలు... నిత్యావసరమైన పాలు, పంచదార, బియ్యానికి రేషన్లు... ఆసియాలోనే గరిష్ఠ స్థాయికి ఆర్థిక ద్రవ్యోల్బణం, ఆహార ద్రవ్యో ల్బణం పెరిగిన శ్రీలంకలో పరిస్థితికి ఇవి మచ్చుతునకలు. పెట్రోల్, కిరోసిన్‌ల కోసం కొండవీటి చాంతాడంత క్యూలో గంటల తరబడి నిలబడి ఇద్దరు వృద్ధులు మరణించారట. ఆఖరికి ప్రింట్ చేసే కాగితం దిగుమతి చేసుకొనేందుకు విదేశీ మారక ద్రవ్యం కరవై, లక్షలాది స్కూలు విద్యార్థుల పరీక్షల రద్దు చేయాల్సి వచ్చింది.స్వాతంత్ర్యం వచ్చిన 1948 నాటి నుంచి ఎన్నడూ లేనంతటి తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్న శ్రీలంక దుఃస్థితి ఇది. 2.2 కోట్ల జనాభా ఉన్న ఈ దక్షిణాసియా దేశం ఆదుకొనే దేశాలు, అంతర్జాతీయ సంస్థల కోసం ఆశగా చూస్తోంది. తరిగిపోతున్న దేశ ఆదాయ నిల్వలు, పెరిగిపోతున్న అప్పుల కుప్పల మధ్య తన ప్రధాన ఋణదాత చైనా మొదలు తాజాగా అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) దాకా పలువురి సాయం కోరాల్సి వచ్చింది అందుకే!శ్రీలంకలో ఇవాళ చివరకు జ్వరానికి వేసుకొనే పారాసెటమాల్ సహా అనేక ఔషధాల ధరలు 30 శాతం పైనే పెరిగాయి. ఒకప్పుడు పచారీ సరుకులకు 2 వేలైతే, ఇప్పుడు అంతకు మూడు రెట్లు ఎక్కువ చెల్లిస్తే కానీ ఆ మాత్రం ఇంటికి రావట్లేదు. శ్రీలంకలోని ఇలాంటి సామాన్యుల కష్టాల వెనుక పెద్ద కథే ఉంది. 2019లో గొటబయా రాజపక్స శ్రీలంక అధ్యక్షుడయ్యారు. అప్పటికే ఆ దేశ ఆర్థిక వ్యవస్థ అస్తుబిస్తుగా ఉంది. తీవ్రవాదుల దాడులు, రాజకీయ సంక్షోభాలు దెబ్బతీశాయి. 2001 నాటి నుంచి ఎన్నడూ లేనంతగా వృద్ధి రేటు పాతాళానికి పడిపోయింది.ద్వీపదేశానికి విదేశీ మారక ద్రవ్యం తెచ్చిపెట్టే ఆదాయ వనరు పర్యాటకులే. దాదాపు దశాబ్ద కాలం పాటు పెరుగుతూ వచ్చిన వారి సంఖ్య బాగా పడిపోయింది. ఆ పరిస్థితుల్లో కొత్త అధ్యక్షుడు పన్నులకు కోత పెట్టారు. కరెన్సీ ప్రింట్ చేయడం మొదలెట్టారు. అధ్యక్షుడు, మంత్రులైన ఆయన సోదరులు, మేనల్లుళ్ళ అనాలోచిత చర్యలతో ద్రవ్యోల్బణం హెచ్చింది. పన్ను రాబడి పడిపోయింది. బడ్జెట్ లోటు పెరిగిపోయింది. శ్రీలంకను పాలించిన వరుస ప్రభుత్వాలు అధిక వడ్డీ బాండ్లు అప్పు తీసుకున్నాయి. దానికి చైనా, జపాన్ తదితర దేశాల నుంచి తీసుకున్న వందల కోట్ల అప్పులు తోడయ్యాయి. అలా తిరిగి చెల్లించాల్సిన విదేశీ ఋణభారం ఇంతలంతలు అయింది. వేలాది కోట్ల ఖర్చుతో కూడిన మౌలిక వసతి ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టడం, ఎగుమతుల కన్నా దిగుమతులు ఎక్కువ కావడంతో శ్రీలంక ఇప్పుడు 600 కోట్ల డాలర్ల వాణిజ్య లోటుతో బండి నెట్టుకొస్తోంది.ముడి చమురు తీసుకొచ్చి నౌకాశ్రయంలో నౌకలు వేచి ఉన్నా, వాటికి చెల్లించడానికి ప్రభుత్వం దగ్గర డాలర్లు లేని పరిస్థితి. బస్సులు ఆగి, ప్రజా రవాణా సైతం స్తంభించే దశకు వచ్చింది. ఈ సంక్షోభ వేళ సర్కారీ బ్యాంక్ సైతం చేతులెత్తేయడంతో, డాలర్ మారకం విలువ ఇప్పుడు 280 రూపాయల స్థాయికి చేరింది. క్రెడిట్ రేటింగ్‌లో కిందకు జారిపోవడంతో, అప్పులు చేయలేని పరిస్థితి. సహజంగానే ఈ పరిణామాలన్నీ ప్రజల్లో ఆగ్రహావేశాలు రేపాయి. అధ్యక్షుణ్ణి ఇంటి ముఖం పట్టమంటూ అనేక పట్టణాల్లో కొవ్వొత్తుల ర్యాలీలు జరగడమే అందుకు నిదర్శనం. కరోనాతో సహా అనేక కష్టాలు మీద పడినప్పటికీ, దక్షిణాసియాలో తమ దేశం ఒక్కటే నెగటివ్ వృద్ధిలోకి రావడమేమిటని



వారి ప్రశ్న. ఆర్థికంగా ప్రభుత్వం చేసిన అనేకానేక తప్పులు, నిర్వహణ లోపాలు, అవినీతి దీనికి ప్రధాన కారణాలని కార్యకర్తల మాట. రాజపక్సకు ఓటు బ్యాంకైన బౌద్ధ సింహళీయుల్లోనే ఆయనను వ్యతిరేకించే పరిస్థితి వచ్చింది. విదేశీ ఋణాల పునర్వ్యవస్థీకరించడంలో ప్రభుత్వం విఫలమైంది. గతంలో చేసినట్టు ఐఎంఎఫ్ నుంచి శ్రీలంక అత్యవసర ఋణం తీసుకోవాల్సింది. కానీ, ఆ పనీ చేయలేదు. ఐఎంఎఫ్ పెట్టే షరతుల వల్ల పొదుపు చర్యలు చేపట్టాలనీ, ప్రజాకర్షక వాగ్దానాల్ని పక్కన పెట్టాల్సి వస్తుందనీ, రాజకీయంగా నష్టపోతామనీ పాలకులు ఇష్టపడ లేదు. అనేక నెలల తర్జనభర్జన తర్వాత చివరకు ఇప్పుడు ఐఎంఎఫ్ సాయం కోరారు. అయితే, జరగాల్సిన నష్టం జరిగిపోయింది. విదేశీ పర్యాటకుల సంఖ్య మళ్ళీ పెరుగుతుందనీ, ఎగుమతులు పెరుగుతాయనీ శ్రీలంక పాలకులు ఆశ పడుతున్నారు. కానీ, అది వట్టి దింపుడు కళ్ళం ఆశేనని నిపుణుల మాట. పైగా, దాని వల్ల ప్రస్తుత సంక్షోభం సమసిపోయే పరిస్థితి లేదు. తప్పుడు విధానాలతో ఆదాయాన్ని వృథా చేసిన పాలకుల వల్ల కొలంబో కష్టాల కడలిలో మునిగింది. ఆ మధ్య బీజింగ్‌కు దగ్గరవుతున్నట్టు కనిపిం చిన కొలంబో సంక్షోభవేళ మన దేశ సాయం కోరింది. మనం సాయం చేయడంతో గత ఏడాదితో పోలిస్తే ఇరుదేశల మధ్య సంబంధాలు మెరుగయ్యాయి.అయితే, 2019 నవంబర్‌లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి దాకా తమిళ ఎంపీలను ఒక్కసారైనా కలవని రాజపక్స, శ్రీలంక సర్కారు తమిళ అంశంపై రాజకీయ పరిష్కారాన్ని సుదీర్ఘంగా సాగదీస్తూనే ఉంది. ఏమైనా, ఓటేసి ప్రస్తుత శ్రీలంక సర్కారును గద్దెనెక్కించిన వారంతా ఇప్పుడు లెంపలేసుకుంటున్నాం అంటున్నారు. ఖర్చు లకు జీతాలు చాలక, ఉద్యోగమయ్యాక సాయంత్ర వేళల్లో ఆటో నడుపుతున్న ఇంజనీర్ల కథలిప్పుడు బోలెడు. ఇలాగైతే కష్టమని బతుకుతెరువు కోసం సౌదీ సహా వివిధ దేశాలకు ప్రయాణం కడుతున్న వారూ అనేకం. పాలకులు చేసిన తప్పులకు ప్రజలు భారీ మూల్యం చెల్లించాల్సి రావడమంటే ఇదే! వెరసి, ద్వీపదేశానికి ఇది అగ్నిపరీక్షా సమయం. పాలకుడు రాజపక్సకు భవిష్యత్తు గడ్డుకాలం.

## నీటిని ప్రతి ఒక్కరూ పొదుపు చేయాలి



అనకాపల్లి టౌన్: ప్రజాపాలన ప్రతినిధి : అనకాపల్లి స్థానిక పట్టణ గవరపాలెం లో పలు పాఠశాలల విద్యార్థులతో బ్రైట్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో నీటి పరిరక్షణ ఆవశ్యకత అనే అంశంపై ఒక అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథి గా వచ్చినటువంటి సమస్త కార్యదర్శి తాతపూడి జయశ్రీ మాట్లాడుతూ నీటిని ప్రతి ఒక్కరు పొదుపు చేయాలని అలా చేయకుంటే మానవ మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని నేడు మీరు అధిక సంఖ్యలో వృధా కావడం చాలా బాధాకరం అని ఇప్పటికే భారతదేశంలో ప్రధాన నగరాలలో నీటి కొరత చాలా ఎక్కువగా ఉందని ఇదే కొనసాగితే దేశవ్యాప్తంగా కొంతకాలానికి నీటి సమస్య అధికమవుతుందని ఈ విషయాన్ని గుర్తించి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి నీటి వృధాను అరికట్టాలి అని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం అనంతరం ఆమె విద్యార్థులతో నీటి వృధాను అరికట్టాలని నినాదంతో ర్యాలీ ని ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కాళ్ళ శివశంకర్ , ఉపాధ్యాయులు రత్నం కమల ,సంస్థ ప్రతినిధులు పి వి కిరణ్మయి, సిహెచ్ ప్రదీప్ కుమార్ ,కె రమేష్ బాబు ,స్థానిక ప్రజలు పలు పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## బ్లేడ్ బ్యాచ్ కు ఉపాధి కల్పిస్తాం: టి.కె.విశ్వేశ్వరరెడ్డి



రాజమహేంద్రవరం సిటీ: ప్రజాపాలన ప్రతినిధి : రాజమండ్రి నగరంలోని బ్లేడ్ బ్యాచ్ లు, సెటిల్ మెంట్ బ్యాచ్ లు, రౌడీ షీటర్లు తమపద్దతి మార్చుకుంటే వారికి ఉపాధి కల్పిస్తామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు టి.కె.విశ్వేశ్వర రెడ్డి చెప్పారు.రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నగరంలో బ్లేడ్ బ్యాచ్ లు చెలరేగి పోతున్నాయని,దారికాచి దాడులు చేస్తూ నగదు, ప్రాణాలు హరిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.పోలీసుల అలసత్వం వల్ల వీరు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.వీరిని పోలీసులు అదుపు చేయకపోతే డిజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి ఆఫీసుకు వెళ్లి ఫిర్యాదు ఛమచేస్తామని హెచ్చరించారు. ఇకనైనా బ్లేడ్ బ్యాచ్ లు, రౌడీ షీటర్లు, సెటిల్ మెంట్ బ్యాచ్ లు పాత పద్దతికి స్వస్తి చెబితే తాను స్వయంగా వారందరికీ ఆటో ఫైనాన్స్ చేసి ఉపాధి కల్పిస్తామని విశ్వశ్వర రెడ్డి తెలిపారు.విలేకర్ల సమావేశంలో వైకాపా నాయకులు బర్రే కొండబాబు,సోడదాసి సుందర్ సింగ్,గార చంటి తదితరులు పాల్గొన్నారు.

## సైకాలజీ మెగా కౌన్సెలింగ్ క్యాంప్



రాజమహేంద్రవరం సిటీ : ప్రజాపాలన ప్రతినిధి : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిలాసఫీ, సైకాలజీ సంయుక్తంగా నిర్వహించిన మెగా కౌన్సిలింగ్ క్యాంప్ 2022 లో వివిధ జిల్లాల నుంచి వచ్చిన కౌన్సెలింగ్ సైకాలజిస్టులు కళాశాల విద్యార్థులకు మానసిక సమస్యలపై అవగాహన కల్పించి, వ్యక్తిగత కౌన్సెలింగ్ నిర్వహించారు. వైస్ ప్రిన్సిపల్ కె. ఆంజనేయులు మాట్లాడుతూ ఇలాంటి విభిన్నమైన ఒక కార్యక్రమం ఎంతో ప్రాధాన్యత కలిగినది, విద్యార్థులకు శారీరక ఆరోగ్యంతోపాటు మానసిక ఆరోగ్యం ఎంతో ముఖ్యమైనదని, బాల్య దశ నుంచి ఉద్యోగ దశకు మారే ఈ కళాశాల సమయంలో ఎన్నో మానసిక సమస్యలకు లోనవుతారని వాటిని పరిష్కరించుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలియజేశారు. సైకాలజిస్ట్ నక్కిన నారాయణ మాట్లాడుతూ మానసికంగా ఆరోగ్యంగా ఉంటే శారీరక అనారోగ్యాలకు తావుండదని అన్నారు. సాయిరామ్ పాటే సంధానకర్తగా వ్యవహరించారు. కార్యక్రమంలో డాక్టర్ హైమాప్రసాద్, డాక్టర్ కర్రిరాజేష్, డాక్టర్ మనిరమణ, అక్కింశెట్టిరాంబాబు,గొర్రెరాకేష్కళాశాలఅధ్యాపకులు, పాల్గొన్నారు.

### జిల్లా కలెక్టర్,ఏ.ఎస్.పి లను మర్యాద పూర్వక కలయిక

### సమాచార హక్కు చట్ట న్యాయ పోరాట సమన్వయ కమిటీ



కాకినాడ టౌన్: ప్రజాపాలన ప్రతినిధి:సమాచార హక్కు చట్ట న్యాయ పోరాట సమన్మయ కమిటీ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు కావూరి వరలక్ష్మి ఆధ్వర్యంలో తూర్పుగోదావరి జిల్లా కాకినాడ కలెక్టర్ వారిని కలవడం జరిగింది. ముందుగా ఆయనకు పూల మొక్కతో మర్యాద పూర్వకంగా ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల విద్యార్థుల జీవితాలతో ఆటలాడితే సహించేది లేదని అంగన్వాడి కేంద్రాలలో తల్లి బిడ్డల సంరక్షణ పాల ప్యాకెట్లను సక్రమంగా అందేలా చూస్తామని ఎలాంటి పాల్పడితే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. కావూరి వరలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న అవకతవకలు గురించి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళడం జరిగింది. సమాచార హక్కు చట్ట న్యాయ పోరాట సమన్మయ కమిటీని వారికి ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.తూర్పుగోదావరి జిల్లా కాకినాడ ఎస్పీ కాకినాడ కార్యాలయంలో అడిషనల్ సుపర్డెంట్ ఆఫ్ పోలీస్ నాయక్ వారిని మర్యాద పూర్వకంగా కలసి ఆయనను శాలువా పూల మొక్కను సమర్పించి సభ్యులు అందరినీ అధ్యక్షులు రాజేశ్వరరావు పరిచయం చేయడం జరిగింది. జిల్లాలోని పలు సమస్యలు విషయంమై ఆయనకు తెలిపర్చడం ఈ విషయాల పై సానుకూలంగా స్పందించారు. ఈ కలసిన వారులో రాష్ట్ర లీగల్ అడ్వైజర్ కావూరి సురేష్ కుమార్ ,రాష్ట్ర యువజన అధ్యక్షులు సిహెచ్ రాంబాబు,జిల్లా గౌరవాధ్యక్షులు నిడిగట్ల వెంకట్రావు, జిల్లా అధ్యక్షులు యలకపల్లి రాజేశ్వరరావు,జిల్లా యువజన అధ్యక్షులు సి. హెచ్ శివ కృష్ణ, జిల్లా సెక్రెటరీ కుడెల్లి రత్నకిషోర్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ పి మోహన వెంకట సత్యవతి,సహాయ కార్యదర్శి వరహాలు బాబు,నగర్ మహిళ అధ్యక్షురాలు ఈతలపాక రాధ కుమారి,నగర ట్రెజరర్ వెంకట లక్ష్మీ,కిర్లంపూడి మండల సెక్రటరీ సత్యనారాయణ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

# నరసరావుపేట మున్సిపాలిటీని.. కార్పొరేషన్ చేసాము: ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



నరసరావుపేట.మార్చి22.ప్రజాపాలన ప్రతినిధి :నరసరావుపేట మండలం ఇస్సపాలెం మహంకాళీ అమ్మవారి 47వ తిరునాళ్ళను పురస్కరించుకుని శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే దంపతులకు ఆలయ పండితులు, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు పూర్ణకుంభంతో మేళాతాళాలతో ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణములో ఏర్పాటు చేసిన ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం తిరునాళ్ళ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ విద్యుత్ ప్రభల వద్దకు వెళ్లి.. భారీగా తరలివచ్చిన అశేష జనవాహిని ఉద్దేశించి మాట్లాడారు.. అమ్మవారి ఆశీస్సులతో నరసరావుపేట నియోజకవర్గ ప్రజలు సుఖ శాంతులతో, పాడి పంటలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. దాదాపు 3 కోట్ల రూపాయలు వ్యయంతో నిర్మించిన కళ్యాణ మండపం ఇవాళ ప్రజలకు అందుబాటులోకి వచ్చి.. శుభకార్యాలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి ఆలయ పునర్ నిర్మాణం కూడా త్వరలోనే చేపడతామని అన్నారు. రానున్న రోజుల్లో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పల్నాడు జిల్లా కేంద్రంగా నరసరావుపేట అవతరించిన తర్వాత ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం అన్నారు. రానున్న రోజుల్లో పట్టణానికి సమీపంలో ఉన్న గ్రామాలను విలీనం చేసి నరసరావుపేట మున్సిపాలిటిని... కార్పొరేషన్ చేయబోతున్నట్లు ప్రకటించారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా చేసుకొని ముందుకు సాగుతున్న ప్రభుత్వం తమది అన్నారు. ఇదంతా చూసి తట్టుకోలేని టీడిపి కోర్టులకు వెళ్లి అవరోధాలు సృష్టించినా.. ప్రజాక్షేత్రంలో మాత్రం టిడిపి ఒంటరిగా పోటీ చేసే దమ్ము లేదన్నారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగినా.. సింహం లాంటి వైఎస్ జగన్ గారు సింగిల్ గానే బరిలో దిగుతారని అన్నారు. రాష్ట్రంలో ఏ పార్టీకి అయినా ఒంటరిగా ఎన్నికల్లో పోటీ చేసే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. 2024 లో కూడా విజయం సాధించి నరసరావుపేటను అభివృద్ధికి కేంద్ర బిందువుగా చేసి చూపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, ఇస్సపాలెం వైఎస్ఆర్ సీపీ నాయకులు ఆలయ ఈవో తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థ బలోపేతానికి ఏపీ ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది

ఢిల్లీ.మార్చి 22. ప్రజాపాలన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్‌లో విద్యావ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, దేశంలోనే ఎక్కడా లేని విధంగా విద్యకు 12శాతం నిధులను రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయింపులు చేసినట్లు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు గారు వెల్లడించారు. అమ్మ ఒడి వంటి కొత్త పథకాల ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులకు రూ. 15వేల సాయాన్ని అందిస్తు...ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలుస్తున్నామని, నాడు- నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను బాగు చేస్తూ, కొత్త మార్పునకు నాంది పలికామని ఎంపీ పేర్కొన్నారు. సోమవారం జరిగిన లోక్‌సభలో ఆయన మాట్లాడారు. సమగ్ర శిక్షా అభయాన్ పథకాన్ని మెరుగు పరచాల్సి ఉందన్నారు. ఈ పథకానికి కేంద్రం వైపు నుండి కేటాయించే నిధులు విషయంలో.. గతేడాది లెక్కలు చూసుకుంటే కొన్ని రాష్ట్రాల్లో వాడకం తక్కువగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ తో పాటుగా కేరళ, తెలంగాణ, మహారాష్ట్ర, గుజరాత్, కర్ణాటక, పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాలు వినియోగించుకున్న వాటా 60శాతం కంటే తక్కువగా ఉందన్నారు. కావున ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు జరిగేలా, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే పథకాలతో కేంద్రం అనుసంధానం జరిగేలా చర్యలు తీసుకుంటే.. పూర్తి స్థాయిలో కేంద్ర మంజూరు చేసిన నిధులను రాష్ట్రాలు వినియోగించుకునే అవకాశం కల్గుతుందన్నారు. ఇందుకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ బదులిస్తూ.. ఈ పథకాన్ని పారదర్శకంగా అమలు చేస్తున్నామని, మరింత సమర్ధవంతంగా అమలు చేసేందుకు కేంద్ర ఆర్థిక శాఖ కొత్త మార్గదర్శకాలను జారీ చేసిందని, రాష్ట్రాలతో సంప్రదింపులు చేస్తున్నట్లు చెప్పారు. ఈ పథకం అమలులో కొన్ని రాష్ట్రాలు ముందడుగులు వేస్తున్నాయన్నారు.




రాష్ట్ర ప్రభుత్వాలు తమ వాటా అయిన 40శాతం నిధులను జమ చేసిన వెంటనే.. కేంద్రం నుంచి 60శాతం వాటాను జమ చేస్తామని స్పష్టం చేశారు. మార్చి 31 ఈ ఆర్థిక ఏడాది ముగింపు నాటికి ఈ పథకాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు, సామాన్య ప్రజానీకానికి కూడా ఈ పథకం ఫలాలు పూర్తిగా అందేలా మరిన్ని చర్యలు తీసుకుంటామని వివరించారు.

## కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం



రాజమహేంద్రవరం సిటీ : ప్రజాపాలన ప్రతినిధి: కేంద్ర లో బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి, లేబర్ కోడ్ల ను తీసుకు వస్తున్నారని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తూ, పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తున్నారని ఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్షులు ఏ వి రమణ విమర్శించారు. మంగళవారం ఉదయం 11 గంటలకు ఈ నెల 28, 29 తేదీలలో జరుగు సార్వత్రిక సమ్మె పోస్టర్లను, కరపత్రాలను రాజమహేంద్రవరం ఆర్యాపురం ఆదది సెంటర్లో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు రమణ మాట్లాడుతూ ప్రజల డబ్బుతో ప్రభుత్వ రంగ సంస్థలను గత ప్రభుత్వాలు నిర్మిస్తే, వాటిని మోడీ ప్రభుత్వం కారుచౌకగా తెగనమ్ము తున్నదని విమర్శించారు. కరోనా కష్టకాలంలో 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను తెచ్చిందని, ఆ కోడ్లు అమలులోకి వస్తే కార్మికులకు ఉద్యోగ భద్రత ఉండదని, సమ్మె చేసే హక్కు కోల్పోతారని, పని గంటలు, పని భారం పెరుగుతుందని, బానిసల కంటే హీనమైన స్థితికి నెట్టి వేయ పడతారని ఆందోళన వ్యక్తం చేశారు. రైల్వేలను, బ్యాంకింగ్ రంగాన్ని, ఎల్ఐసి, బి.పి.సి.ఎల్, హెచ్పిసిఎల్,ఐ.ఓ.సి.ఎల్ , బిఎస్ఎన్ఎల్, విమాన రంగం, ఓడరేవులు, బొగ్గు, విద్యుత్, చివరికి రక్షణ రంగాన్ని కూడా ప్రైవేట్ పరం చేస్తూ మోడీ ప్రభుత్వం ముందుకు పోతుందని, దేశ ప్రజల ఆస్తులను పెట్టుబడిదారులకు కట్ట పెడుతుందని విమర్శించారు. దేశ రక్షణకై ఈ నెల 28, 29 తేదీలలో జరుగు సార్వత్రిక సమ్మెలో అన్ని వర్గాల ప్రజలు లు పాల్గొని విజయవంతం చేయాలని, మోడీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.కేంద్ర కార్మిక సంఘాలు జాతీయస్థాయిలో ఐ.ఎఫ్.టి.యు ని ఐక్య కార్యాచరణ లో పిలవకపోవడం గర్హనీయమన్నారు. ఫాసిస్ట్ ప్రమాదం పెరుగుతున్న ఈ కాలంలో ఐక్య పోరాటాల ద్వారానే కార్మిక హక్కుల ను కాపాడుకోగలమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కోరాడ అప్పారావు, కోశాధికారి డి శ్రీనివాసరావు , తూర్పుగోదావరి జిల్లా గ్యాస్ డెలివరీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గొబ్బల వీరభద్రం,కే ఆదినారాయణ , పి నాగరాజు, సిహెచ్ రమణ,పోశయ్య, అల్లం రాము,చంటి,బి ఏసు తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ యూనివర్సిటీలో వరల్డ్ వాటర్ డే



పొన్నూరు మార్చ్22( ప్రజా పాలన ప్రతినిధి) :కంటికి కనిపించని భూగర్భ జలాన్ని పది కాలాలపాటు కాపాడుకుంటేనే మానవ జాతికి భవిష్యత్ ఉంటుందని కేరళలోని సీడబ్యూఆర్‌డీఎమ్ (సెంటర్ ఫర్ వాటర్ రిసోర్సెస్ డెవలప్‌మెంట్ అండ్ మేనేజ్‌మెంట్) సీనియర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ కమలం జోసెఫ్ పేర్కొన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ ఫోరమ్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ హ్యూమానిటీస్ డిపార్ట్‌మెంట్‌ల సంయుక్త ఆధ్వర్యంలో వరల్డ్ వాటర్ డేను పురస్కరించుకుని " నీడ్ ఫర్ ఎఫెక్టివ్ హ్యూమన్ ఇంటర్‌వెన్షన్ ఇన్ ఎన్సూరింగ్ వాటర్ సెక్యూరిటీ" అనే అంశంపై ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని "గ్రౌండ్ వాటర్ : మేకింగ్ ద ఇన్విసిబుల్ విసిబుల్" అనే ఇతివృత్తంతో నిర్వహించారు. వర్చువల్ విధానంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ కమలం జోసెఫ్ మాట్లాడుతూ ప్రకృతి ప్రసాదిత జలానికి ప్రత్యామ్నాయం లేదన్నారు. ఈ అమూల్యమైన సహజ వనరును పరిరక్షించుకుంటూ పొదుపుగా, సమర్థంగా వాడుకుంటేనే జల సంక్షోభాలను ఎదుర్కోగలమన్నారు. వర్షాలు తగ్గిపోవడం వలన భూగర్భ జలాలపై ఒత్తిడి అధికమై తాగునీటికి కటకట ఏర్పడుతోందన్నారు. కురిసిన వర్షంలో అధిక శాతం వృథాగా పోవడం, నిల్వ చేసుకోవడానికి తగిన సదుపాయాలు లేకపోవడం, వర్షాలు అన్నిచోట్ల సమానంగా కురవకపోవడం కూడా కారణమన్నారు. ప్రస్తుత నీటి లభ్యత, వర్షపాతాల పరిస్థితులనుబట్టి చూస్తే భవిష్యత్‌లో తీవ్ర కొరత ఎదురు కావడం ఖాయంగా కనిపిస్తోందన్నారు. ఇప్పటినుంచైనా వర్షపు నీటిని ఒడిసిపట్టాలని, భూగర్భం నుంచి తీసుకునే నీటికి రెట్టింపు జలాన్ని నేలలోకి ఇంకించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. దీనికోసం ఇంకుడు గుంతలు, బోరు రీచార్జ్ ఛాంబర్లు, పంట కుంటల నిర్మాణాన్ని ప్రోత్సహించాలన్నారు. పట్టణాలు, నగరాల్లో వర్షం నీటిని నిల్వచేసే భూగర్భ ట్యాంకుల నిర్మాణం తప్పనిసరి చేయాలన్నారు.

## యోగ శిక్షకుల నియామకానికి 25న ఇంటర్వ్యూ



పొన్నూరు మార్చ్22( ప్రజా పాలన ప్రతినిధి) :పొన్నూరు మండలంలోని బ్రాహ్మణ కోడూరు ఆయుష్ వైద్యశాలలో పార్ట్ టైం యోగ శిక్షకుల నియామకానికి ఈనెల 25న ఉదయం 11 గంటలకు ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో అత్తోట దీప్తి తెలిపారు. యోగాలో ఎమ్మెస్సీ, పీజీ డిప్లమో, డిప్లమో ఉన్న వారితో పాటు విద్యార్హత లేకుండా అనుభవం ఉన్న వారు కూడా హాజరు కాగలరని ఆమె పేర్కొన్నారు. సెలెక్ట్ అయిన వారు ప్రభుత్వ నిర్ణయించిన గౌరవం వేతనానికి లోబడి పని చేయాలని ఆమె సూచించారు.

## శ్రీ గోదావరి మాత విగ్రహాన్నీ సందర్శించి ఆశీర్వాదం అందుకున్న చందన నాగేశ్వర్




రాజమహేంద్రవరం రూరల్: ప్రజాపాలన ప్రతినిధి :ధవళేశ్వరం గ్రామంలో శ్రీ రామ పాదల ఘాట్ లో ధవళేశ్వరం అఖండ గోదావరి మాత పౌర్ణమి హారతి నిర్వాహకులు నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ గోదావరి మాత విగ్రహని రాజమండ్రి రూరల్ కో ఆర్డనేటర్ చందన నాగేశ్వర్ సందర్శించి ఆశీర్వచనం పొందారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ దండగుల మరిదయ్య, జిల్లా టెలికాం సలహా సభ్యులు పెరుమల్ల లక్ష్మి సుజాత, హితకారిణి సమాజ్ డైరెక్టర్ దేవులపల్లి సరిత రాణి, పెన్నడ లక్ష్మి, పట్టపగలు వెంకట లక్ష్మీ మరియు ధవళేశ్వరం వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డలపై అఘాయిత్యాలకు అడ్డు లేకుండా పోతుంది: గుంటుపల్లి శ్రీదేవి చౌదరి



కావలి మార్చి 22 ప్రజాపాలన ప్రతినిధి :వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రంలో ఆడబిడ్డలకు రక్షణ లేకుండా పోయిందని బయటకు వెళ్లిన వారు తిరిగి వచ్చేదాక నమ్మకం లేకుండా పోయిందని తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుంటుపల్లి శ్రీదేవి చౌదరి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల నెల్లూరు జిల్లాలో విదేశీ మహిళపై అఘాయిత్యానికి వడికట్టి విదేశాల్లో కూడా మన రాష్ట్ర పరువు తీశారన్నారు. నిన్న వెంకటగిరిలో ప్రేమించడం లేదని యువతి గొంతు కోశారని తెలిపారు. నేడు ఆత్మకూరు నియోజకవర్గం సంగం మండలంలో పశువులు కాసే మహిళ పై పట్ట పగలు అరాచకానికి పాల్పడటం బాధాకరమన్నారు. దశ, దిశ లేని దిశ చట్టం కనబడటం లేదన్నారు. రాష్ట్రంలో తప్పు చేసే వారికి తగిన శిక్షలు పడకపోవడం వలన అఘాయిత్యాలు జరుగుతూనే ఉన్నాయని, ప్రభుత్వానికి మహిళల పట్ల చిత్త శుద్ధి లేదని తెలిపారు. మహిళలను చిన్న చూపు చూస్తున్న వైసీపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గర పడ్డాయన్నారు. నిందితులను వెంటనే అరెస్ట్ చేసి తగిన శిక్షలు వెయ్యాలని ఆమె డిమాండ్ చేశారు.

## బాపూజీ వృద్ధాశ్రమం మహా అన్నదాన కార్యక్రమం



చిలకలూరిపేట:(ప్రజా పాలన )పట్టణంలో చీరాల రోడ్ నందు గల బాపూజీ వృద్ధాశ్రమం లో శాలివాహన వెుల్ల మాంబ సేవా సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.. శాలివాహన చక్రవర్తి జయంతి సందర్భంగా అన్నదానం నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు స్టీల్ అంజి తెలిపారు..అనంతరం బీ.సీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఆరాధ్యుల రామకృష్ణ ను ఘనంగా సత్కరించారు..ఈ కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి యంబులురి రామకృష్ణ, కోశాధికారి అద్దంకి అరుణాచలం, సభ్యులు కె.యాములయ్య, వేజండ్ల కోటేశ్వరరావు, రోజా కిరణ్, చావల సాంబశివరావు జి.నాగేశ్వరరావు ,టి రామారావు, అద్దంకి వరప్రసాద్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను వెంటనే విడుదల చేయాలి: మాలేపాటి



కావలి మార్చి 22 ప్రజాపాలన ప్రతినిధి : ఎస్సి ఎస్టి సబ్‌ప్లాన్ నిధులు వెంటనే విడుదల చేయాలని తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. కావలి పట్టణంలోని వివేకానంద పార్క్ వద్దగల షాదిమంజిల్ నందు కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ గిరిజన సభ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మాలెపాటి సుబ్బానాయుడు హాజరై సభను ఉద్దేశించి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలోనే మైదాన ప్రాంతమైన శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో గిరిజనులు ఎక్కువ శాతం ఉన్నందున సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఐటీడీఏను ఏర్పాటు చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు దే అని తెలియజేశారు. ఈ సందర్భంగా గతంలో గిరిజన డైరెక్టర్ గా చేసిన కత్తి ఆదిశేషయ్య ని తెలుగుదేశం పార్టీ లోకి ఆహ్వానిస్తూ సన్మానించారు. అనంతరం ఎస్టీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దారు నాయక్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు హయాంలో స్వర్ణాంధ్ర వైపు అడుగుపెడుతున్న రాష్ట్రాన్ని జగన్ రెడ్డి చేతకాని పాలనలో దరిద్రంగా మార్చారని, జగన్ రెడ్డి ప్రభుత్వం విభజన చట్టంలో హామీలను అమలు పరచకుండా చంద్రబాబు ని అవమాన పరచడం, కుల మతాల మధ్య చిచ్చులు పెట్టడం చేస్తున్నారని తెలిపారు. ఇదే విధంగా కొనసాగితే త్వరలోనే ప్రజలు బుద్ధి చెబుతారని జిల్లా ఎస్ టి సెల్ అధ్యక్షులు బాపట్ల వెంకటపతి హెచ్చరించారు. తదుపరి మొగిలి కల్లయ్య మాట్లాడుతూ గిరిజనులు ఉపాధి పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయవలసిన రుణాలకు ఎందుకు గ్రహణం పట్టింది అని ప్రశ్నించారు. ఎస్టీ సబ్ ప్లాన్, షెడ్యూల్ ట్రైబల్, ఫుడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్, ల్యాండ్ పర్చేసింగ్ వంటి పథకాలు ఎక్కడ అనే ప్రశ్నలతో హోరెత్తించారు. అనంతరం సభకు విచ్చేసిన గిరిజన మహిళలు మరియు నాయకులతో కలిసి మాలెపాటి సుబ్బానాయుడు భోజనం చేశారు. ఈ సమావేశంలో కావలి పట్టణ ఎస్టీ సెల్ అధ్యక్షులు చలంచర్ల రాజా, పేరం రవి బాబు, పూల వెంకటరమణ, కే నరసింహులు, శివా నాయక్, కావలి పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏగూరి చంద్రశేఖర్, దావులూరి దేవకుమార్, మొగిలి విజయ్, పూడిపర్తి మురళి, రహీమ్, అక్కిలిగుంట సూర్యప్రకాష్, పద్మ, రాధమ్మ, దామా మాల్యాద్రి, డి వెంకట్రావు, వి రవీంద్ర, నారాయణ, మాల్యాద్రి, తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ సభ్యులకు ఫౌండేషన్ శిక్షణ కార్యక్రమం



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి మార్చి 22: నూతనంగా ఎన్నుకోబడిన ఎంపీటీసీ సభ్యులకు ఫౌండేషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం ద్వారా వారికి పంచాయతీల నిర్వహణపై అవగాహన పెరుగుతుందని ఎం డి ఓ ఏవి. రమణ అన్నారు. గుడివాడ ఎంపీడీవో కార్యాలయంలో గుడివాడ డివిజన్ లో నూతనంగా ఎంపికైన ఎంపీటీసీ సభ్యులకు జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం ఆధ్వర్యంలో రెండు రోజుల శిక్షణ తరగతులను నిర్వహించారు. రెండవ రోజు గుడివాడ గుడ్లవల్లేరు నందివాడ మండలాలకు చెందిన ఎంపీటీసీ సభ్యులకు ఫౌండేషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీటీసీ సభ్యులకు పంచాయతీ విధివిధానాలపై అవగాహన కల్పించేందుకు ఫౌండేషన్ శిక్షణ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని ఎం డి ఓ రమణ అన్నారు. ఈ సందర్భంగా ప్రపంచ నీటి వనరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎంపీడీవో సభ్యులతో ఎండిఓ రమణ నీటి వనరుల పరిరక్షణకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గద్దె పుష్ప వాణి తదితరులు పాల్గొన్నారు.

## పదోతరగతి విద్యార్థులకు అవగాహన సదస్సు



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి మార్చి 22: గన్నవరం మండలంలోని కేసరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు ఏలా సిద్ధమవ్వాలి అనే అంశముపై అవగాహన సదస్సును నిర్వహించినట్లు పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయిని శ్రీమతి నిమ్మగడ్డ నళిని కుమారి తెలిపారు. ఈ కార్యక్రమములో జడ్పీటీసి సభ్యురాలు శ్రీమతి అన్నవరపు ఎలిజబెత్ రాణి పాల్గొన్నారు.ఏలిజబెత్ రాణి మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు ఈ రోజు నుండి క్రమబద్ధంగా చదివి పబ్లిక్ పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలనికోరారు. పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన పిల్లలకు మండలస్థాయిలో బహుమతులు అందజేస్తామని తెలిపారు. విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ మెంబర్ గౌరవ శ్రీ అన్నవరపు నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రణాళికాబద్ధంగా, పట్టుదలతో,క్రమశిక్షణతో రాబోవు 34 రోజులు చదివి పదో తరగతిలో ఉత్తీర్ణులుకావాలన్నారు.వారి ఐదుగురు సంతానం కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చదివి డాక్టర్లుగా,ఇంజినీర్ లు గా, ప్రొఫెసర్ లుగా ఉన్నతమైన స్థాయిల్లో ఉన్నారని,వారందరూ క్రమశిక్షణతో,ప్రణాళికాబద్ధంగా చిత్తశుద్ధితో చదివినారని తెలిపారు.గొప్పవారి జీవితగాథల ద్వారా స్ఫూర్తిపొందాలని అన్నారు.అన్నవరపు ప్రకాశం వీరమ్మ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా తగిన చేయూత నిస్తామని తెలిపారు. గ్రామ సర్పంచ్ కుమారి చేబ్రోలు లక్ష్మీ మౌనిక మాట్లాడుతూ మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందన్నారు.పదోతరగతి విద్యార్థులు ఇప్పటివరకు చదివిన సిలబస్ ను ఇష్టపడి పునశ్చరణ చేసుకొని పరీక్షలలో అందరూ మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని అన్నారు.

## 19వ వార్డ్‌ను ఆదర్శవంతమైన వార్డుగా తీర్చిదిద్దటమే లక్ష్యం - కౌన్సిలర్ మించాల సాంబశివరావు



చీరాల ప్రజాపాలన ప్రతినిధి: చీరాల 19వ వార్డ్‌ను ఆదర్శవంతమైన వార్డుగా తీర్చిదిద్దటమే లక్ష్యమని,వార్డ్ కౌన్సిలర్ మించాల సాంబశివరావు అన్నారు. ముఖ్య మంత్రి జగన్ ఆదేశానుసారం, ఎమ్మెల్యే కరణం బలరాం సూచనలననుసరిస్తూ, వైసిపి యువనేత కరణం వెంకటేష్ ఆధ్వర్యంలో, గడప గడ పకు వైసిపి కార్యక్రమంలో భాగంగా, చీరాల 19వ వా ర్డ్‌లో కౌన్సిలర్ మించాల సాంబశివరావు, గడప గడపకు తిరిగి, ప్రభుత్వపథకాలను ప్రజలకు వివరిస్తూ, ప్రజల సమస్యలు తెలుసుకుని, ఎమ్మెల్యే కరణంబలరాం, కరణం వెంకటేష్ ల సహకారంతో, సత్వరమే సమస్యలను పరి ష్కరించేందుకు కృషి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. వార్డు అభివృద్ధికి సహకరించాలని, గెలిపించిన ప్రజల రుణం తీర్చుకునే అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆరుగురు మున్సిపల్ కార్మికులను తొలగించటం దారుణం: ఏఐటీయూసి,సీపీఐ నాయకులు



చిలకలూరిపేట:(ప్రజా పాలన)ఎన్నో ఇబ్బందులతో జీవితాలు నెట్టుకొస్తున్న ఆరుగురు మున్సిపల్ పారిశుధ్య కార్మికులను తొలగించి వారిని రోడ్డున పడవేయటం దారుణమని సీపీఐ, ఏఐటీయూసీ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఇన్‌చార్జి కమిషనర్ షేక్ అబ్దుల్ రహీంకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు మూడు రోజులుగా ఆరుగురు కాంట్రాక్టు మున్సిపల్ పారిశుధ్య సిబ్బందిని అకారణంగా తొలగించారని వివరించారు. ఎన్నో సంవత్సరాలుగా పనిచేస్తున్న మున్సిపల్ పారిశుధ్య కార్మికులను తొలగించటం దారుణమన్నారు. ఒక్క కార్మికుడ్ని తొలగించినా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం కొనసాగుంతుందని హెచ్చరించారు. ఏ ఒక్క కార్మికుడ్ని తొలగించినా, కార్మికుల్లో ఎవర్ని ఇబ్బందులుకు గురి చేసినా కార్మికులందరూ సంఘటింగా నిలవాలని పిలుపునిచ్చారు. బాధిత కార్మికుల పక్షనా ఏఐటీయూసీ, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అండగా నిలిచి పోరాడుతుందని తెలిపారు. తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లో తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీపీఐ ఏరియా కార్యదర్శి నాగబైరు రామసుబ్బాయమ్మ, ఏవైఐఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ సుభాని, ఏఐటీయూసీ ఏరియా అధ్యక్ష, కార్యదర్శులు పేలూరి రామారావు, దాసరి వరహాలు, ఏపీ మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ చిలకలూరిపేట కార్యదర్శి బి చిన యోగయ్య, కోశాధికారి జయరావు తదితరులు పాల్గొన్నారు.

## పార్ట్ టైం యోగ శిక్షకుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం



పిట్టలవానిపాలెం – ప్రజాపాలన : పిట్టలవానిపాలెం మండల పరిధిలోని చందోలు ప్రభుత్వం ఆయుర్వేద వైద్యశాలలో పార్ట్ టైం యోగ శిక్షకుల నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆయుర్వేద వైద్యాధికారిణి కె.షారోను రాణి తెలిపారు.మంగళవారం ఆమె ప్రజాపాలన ప్రతినిధితో మాట్లాడుతూ చందోలు ప్రభుత్వం ఆయుర్వేద వైద్యశాలలో రెండు ఖాళీలు ఉన్నాయని చెప్పారు.ఈ ఖాళీలను దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఎమ్మెస్సీ యోగ, పీజీ డిప్లమా, డిప్లమా యోగ చదివిన వారు అర్హులని చెప్పారు.పురుష శిక్షకులకు నెలకు 32 పని గంటలు, మహిళా శిక్షకులకు నెలకు 20 పనిగంటలు ఆయుష్ లోని ప్రతి వైద్యశాల పరిధిలోని గ్రామాలు పాఠశాలలు తిరుగుతూ యోగా శిక్షణ ఇవ్వవలసి ఉంటుందని తెలిపారు.అర్హులైన అభ్యర్థులు ఈ నెల 25 వ తేదీన ఉదయం 11 గంటలకు తమ ఒరిజినల్ సర్టిఫికేట్ లతో చందోలు ప్రభుత్వం ఆయుర్వేద వైద్యశాలలో జరుగు ఇంటర్వ్యూకు హాజరు కావాలని సూచించారు.మరిన్ని వివరాలకు సెల్ : 8008514673 ను సంప్రదించాలని ఆమె కోరారు.

## అగ్ని ప్రమాద భాదితులకు వైసీపీ నాయకుల ఆర్థిక సహాయం



ప్రజా పాలన ప్రతినిధి ( గోకవరం) మార్చి 23 : గోకవరం మండలం,కృష్ణుని పాలెం గ్రామపంచాయతీ పరిధిలోని రామన్నపాలెం లో నిన్న అనగా మంగళవారం అర్ధరాత్రి సుమారు మూడు గంటల సమయంలో దొడ్డి శ్రీనివాస్ అనే వ్యక్తికి చెందిన తాటి ఆకుల ఇంటికి అగ్ని ప్రమాదం సంభవించింది.విషయం తెలుసుకున్న సర్పంచ్ శ్రీమతి రౌతు ఆదిలక్ష్మి జోగేశ్వరరావు ఇతర వైసీపీ నాయకులు ప్రమాద స్థలికి చేరుకుని దొడ్డి శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. విషయాన్ని ఫోన్ ద్వారా శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు గారికి తెలియజేయగా ప్రమాద వివరాలు పూర్తిగా తెలుసుకొని తక్షణం ఆర్థిక సహాయం అందించాలని నాయకులకు సూచించారు.ఎమ్మెల్యే జ్యోతుల చంటి బాబు గారి ఆదేశాలతో బాధితులకు 10000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని వైసిపి నాయకులు అందించారు. కాగా ప్రమాద వివరాలను అడుగగా బాధితుడు దొడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటీవల కొంతకాలంగా గ్రామానికి చెందిన కొందరితో స్థల విషయం వివాదం ఉందని ఆ విషయంలో మేము మరియు గ్రామస్తులం బాధితులకు అనుకూలంగా మాట్లాడటం వల్ల అవతలి పక్షం వారే ఈ ప్రమాదానికి కారణం అయ్యి ఉంటారని భావిస్తున్నాను అన్నారు.దుండగుల దుర్మార్గపు చర్య వల్ల జీవనోపాధి కోల్పోయామని కుటుంబం మొత్తం ఈ చిన్న తాటి ఆకుల ఇంటిలోనే హొటల్ నడుపుకుంటూ జీవిస్తున్నామని వాపోయారు.గ్రామస్తులు మాట్లాడుతూ ఇలాంటి కక్షపూరిత చర్యలకు పాల్పడకుండా సదరు విషయంలో దర్యాప్తు జరిపి దుర్ఘటనకు కారకులైన వారిని శిక్షించాలని బాధితులకు అండగా ఉండి ప్రభుత్వం నుంచి వారికి అందాల్సిన సహాయ సహకారాలు అందించాలని నాయకులను కోరారు. కార్యక్రమంలో నాయకులు రౌతు జోగేశ్వరరావు, మండిగ గంగయ్య, బోలగొండ వెంకన్నదొర,వార్డు మెంబరు సత్తిబాబు,అంబటి బాపిరాజు,అంబటి ప్రసన్న మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఈ ఏడు పదవ తరగతిలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధిస్తామని డి వై వి ఓ యు వి.సుబ్బారావు ఆశాభావం



గుడివాడ, ప్రజాపలన ప్రతినిధి మార్చి 22:గుడివాడ కాకర్ల వీధి లోని గాంధీ మున్సిపల్ పాఠశాలలో డివో సుబ్బారావు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న విద్యావిధానాన్ని ఉపాధ్యాయుల వద్ద నుండి డివై.విఓ అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయడం అభినందనీయమని సుబ్బారావు అన్నారు. పాఠశాల స్ట్రెంత్ కూడా సంతృప్తికరంగా ఉందని, పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించడం జరిగిందనీ, నాణ్యత ప్రమాణాలు పాటించి విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం అందించడం జరుగుతుందని సుబ్బారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నందిగామ పోలీస్ స్టేషన్ సందర్శించిన ఏలూరు డి ఐ జి కెవి మోహన్ రావు



నందిగామ మార్చి 22 ప్రజాపాలన ప్రతినిధి:సాధారణ తనిఖీల్లో భాగంగా మంగళవారం ఏలూరు రేంజ్ డి ఐజి కె వి మోహన్ రావు ఐపిఎస్ పోలీస్ స్టేషన్ లో పలు రికార్డులు పరిశీలించారు ఈ కార్యక్రమంలో భా గంగా ముందుగా పోలీస్ స్టేషన్ ముందు ఏర్పాటు చే సినటువంటి చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు పోలీస్ స్టేషన్లో పలు రికార్డులు కేసులు తనిఖీ చేపట్టా రు ఈ కార్యక్రమంలో ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సిబ్బంది ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొం టున్నా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని అన్నా రు. అనంతరం పోలీస్ స్టేషన్ లో నిర్వహిస్తున్న అన్ని రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, మహిళలు, చిన్నారుల ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించాలని, వారి సమస్య విని చట్ట పరిధిలోపరిష్కారంఅయ్యేలా కృషి చేయాలని, ఫిర్యాదుల పై న్యాయం అందించ డంలో జాప్యం వద్దని తెలిపారు.దిశా యాప్ ద్వారా మహిళలకు అండగా పోలీస్ శాఖ ఉందని, ఏ స మ స్య అయినా ధైర్యంగా ఫిర్యాదు చేయవచ్చని తెలి పారు. స్థానిక సిఐ కనకారావు ని ఈ సందర్భంగా అభి నందించారు కరోనా మొదలైన నాటి నుంచి ఇప్పటివ రకు పోలీస్ స్టేషన్ ని సమర్ధవంతంగా నిర్వహించేం దుకు ఆయన్ను ప్రత్యేకంగా అభినందించారు ఈ కా ర్యక్రమంలో ఎస్సైలు పండుదొర సురేష్ సిబ్బంది త దితరులు పా ల్గొన్నారు.

## పరిటాల గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు



కంచికచర్ల మార్చి 22 (ప్రజాపాలన ప్రతినిధి) మండ లంలో పరిటాల ఆదర్శ గ్రామం లో మంగళవారం జి ల్లా కలెక్టర్ జె నివాస్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించా రు.వర్మీ కంపోస్ట్ కేంద్రాలనుపరిశీలించి సిబ్బందికి త గు సూచనలు తెలిపారు.సచివాలయం తనీఖీ చేసి డిజిటల్ అసిస్టెంట్ తోమాట్లాడిఅర్హులైనలబ్ధిదా రుల కు మెరుగైన ప్రభుత్వ పథకాలు అందించాలని పెం డింగ్ పనులను వెంటనే త్వరితగతిన పూర్తి చేయా లని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ని వాస్ మాట్లాడుతూ పరిటాల గ్రామాన్ని ఆదర్శ గ్రా మంగా తీర్చిదిద్దుతున్న సర్పంచ్ యద్దనపూడి జ్యో త్స్న ను అభినందించారు.ఇదేవిధంగా గ్రామాన్ని ఇం కా అభివృద్ధి పదంలో నడిపించాలనే సర్పంచ్ కు తె లిపారు.జగనన్న ఇళ్ల స్థలాలో ఇళ్ల నిర్మాణాలు లబ్ధి దారులు త్వరితగతిన పూర్తి చేయాలని కరెంటు మీ టర్లు బోర్లు మంచినీటి సౌకర్యాలు కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఇప్పటి వరకు జిల్లాలో 280 జ గన్న ఇల్లు పూర్తయ్యాయని మిగిలిన లబ్ధిదారుల కూడా ఇళ్ల నిర్మాణం చేసుకునేందుకు ఉత్సాహంగా ముందుకు వస్తున్నారని జిల్లా కలెక్టర్ జె నివాస్ తెలి పారు. ఈ కార్యక్రమంలో పరిటాల సర్పంచ్ యద్దన పూడి జోత్స్న, జెడ్ పి టి సి వేల్పుల ప్రశాంతి, మం డల తాసిల్దార్ రాజకుమారి, మండల అభివృద్ధి అధి కారి శిల్ప, ఈ ఓ పి ఆర్ డి రవికుమార్, పరిటాల పం చాయతీ కార్యదర్శి అనిల్ కుమార్, అధికారులు, వైసి పి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవులకు ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తా: డైరెక్టర్. మనోరంజని



పొన్నూరు మార్చ్22( ప్రజా పాలన ప్రతినిధి) :పేద పాస్టర్లకు ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలను నూరు శాతం అందేలా కృషి చేస్తానని క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ చేబ్రోలు మనోరంజని అన్నారు. చేబ్రోలు మండలంలో గాడ్ సర్వెంట్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా మండలాల్లోని పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుల సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి పాస్టరు ఆయా సచివాలయాల్లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని అలాగే పాస్టర్ ల పిల్లలకు స్కాలర్ షిప్ లు వచ్చే విషయంలోనూ ఎరుషలేము యాత్ర ప్రయాణం ఇతర అంశాలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని ఆమె హామీ ఇచ్చారు. ఆపదలో ఉన్న క్రైస్తవులను ఆదుకుంటానని ఏ కష్టం వచ్చిన వాళ్ళకి అండదండలుగా ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ నాయకులు మల్లెల రాజు, చుండూరు పాస్టర్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్, సర్వెంట్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ రేగులగడ్డ ప్రశాంత్ రాజు, మండలాల పాస్టర్లు పాల్గొన్నారు.

## ఏలూరు రేంజ్ డి ఐ జి కె వి మోహన్ రావుని మర్యాదపూర్వకంగా కలిసిన రత్నరాజు సజ్జన్ రావు



నందిగామ మార్చ్ 22 ప్రజా పాలన ప్రతినిధి: సాధా రణ తనిఖీల్లో భాగంగా ఏలూరు రేంజ్ డిఐజి కె వి మోహన్ రావు నందిగామ పోలీస్ స్టేషన్ ను సందర్శిం చారు ఈ సందర్శనలో ప్రజా పాలన ప్రతిని ధి రత్నరా జు సూర్య ఎడిటర్ మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా డీఐజీ మాట్లాడుతూ మీడియా మిత్రులు ఎల్లప్పుడూ ప్రభుత్వ అధికారులతో కలిసి ప్రజాస మ స్యలను పంచుకుని సమస్యల పరిష్కారానికి కృషి చే యటానికి మీడియా బాగా సహకరిస్తుందని ఈ సంద ర్భంగా ఆయన తెలిపారు ఇంత మంది మీడియా మి త్రులు రావటం ఆనందాన్నిచ్చిందన్నారు.

## వరల్డ్ డౌన్ సిండ్రోమ్ డే



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి మార్చి:22 బాపులపాడు మండలం వీరవల్లి ప్రధాన మండల ప్రాథమిక పాఠశాల భవిత కేంద్రం నందు డౌన్ సిండ్రోమ్ డే నిర్వహించారు. ప్రతి యేట మార్చి 22న వరల్డ్ డౌన్ సిండ్రోమ్ జరుపుకుంటారు. డౌన్ సిండ్రోమ్ అనేది జన్యుపర మైన లోపం. ఈ లోపం ఉన్న పిల్లల్లో ఉండే మానసిక ,శారీరకంగా ఉంటే లక్షణాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు టి పుల్లయ్య , ఉపాధ్యాయరాలు బి.అంజనాదేవి ,అంగన్వాడీ వర్కర్. శివలీల ,ఐఈఆర్ పిలు సుశీల ,జె.నాగమణి , విద్యార్థులు ,తల్లిదండ్రులు హాజరయ్యారు.

## రైతుకున్న ఐదు వ్రేళ్ళు మట్టిలోకి వెళ్తేనే మన ఐదు వ్రేళ్ళు నోట్లోకి వెళ్తయి అని నమ్మిన నాయకుడు జగన్ మోహన్ రెడ్డి:ఎంపీపీ శ్రీ మార్కపూడి గాంధీ



పెనుగంచిప్రోలు మార్చి 22 ప్రజా పాలన ప్రతినిధి:శన గపాడు సచివాలయ పరిధిలోని ఆర్బికే ను ఎంపీపీ గాంధీసంద ర్శించి రికార్డ్స్ ను తనికీ చేశారు ఈసంద ర్భం గా ఆయన మాట్లాడుతూ రైతుకున్న ఐదు వ్రేళ్ళు మట్టిలోకి వెళ్తేనే మన ఐదు వ్రేళ్ళు నోట్లోకి వెళ్తయి అ నినమ్మిన నాయకుడు జగన్ మోహన్ రెడ్డిఅన్నారు మరియు జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయ భానుగ్రామ గ్రామాన ఆర్బికే ల స్థాపన చేసి రైతు దగ్గరికే ప్రభుత్వ అధికారులు వచ్చే విధంగా పా లన చేస్తున్నారని ఎంపీపీ తెలిపారు సనగపాడు పరి ధిలో ఖరీఫ్ కు వచ్చి 376 ఎకరాలు ఈ క్రాప్ చేయిం చారని అదేవిధంగా రబీ కి 41 ఎకరాలు ఈ క్రాప్ చే సారని తెలిపారు రైతు లందరి చేత విధిగా చేయించా లని అధికారులను ఆదేశించారు. పంట నష్టపోయిన రైతులకు తగిన సమయంలో న్యాయం జరుగుతుం దని ఎంపీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు కేసర లోకేష్ రావు సర్పంచి సైదులు సచి వాలయ ఆర్ బి కే సిబ్బంది మరియు రైతులు పాల్గొ న్నారు.

## చింతలపూడి లో 104 వైద్య సేవలు



పొన్నూరు మార్చ్22( ప్రజా పాలన ప్రతినిధి) :పొన్నూరు మండలం చింతలపూడి గ్రామం లో ఆరంభిందో104 వైద్య సేవలు మంగళవారం అందించడం జరిగింది. ఈ వైద్య సేవలలో భాగం గా 80 మందిపైగా ఏ ఎన్ సి , పి ఎన్ సి లు,డయాబెటిక్, బీపీ,థైరాయిడ్,ఫిట్స్ వంటి దీర్ఘ కాలిక వ్యాధులతో బాధపడే రోగులకు చికిత్సలు చేసి,మందులు పంపిణీ చేశారు. మలేరియా,డెంగ్యూ ప్రబలకుండా ప్రజలలో అవగాహన,సూచనలు విలువైన సమాచారాన్ని అందించారు. ఆరోగ్య అధికారి డాక్టర్ సిద్ధిక్ ప్రజల ఆరోగ్యాన్ని ఉద్దేశించి ఇటువంటి సేవలని ప్రజలు విరివిగా వినియోగించుకొని మెరుగైన ఆరోగ్యం పొందాలని సూచించారు. ప్రత్యేకించి గర్భిణీ స్త్రీలకు తగు రక్త పరీక్షలు, చేసి,ఆహార నియమాల పట్ల సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో %ణజూా% హర్ష , శేకర్,%ూచీవీ% సుగుణ ఆశ వర్కర్స్ సూర్యావతి, కృష్ణకుమారి, లీలకుమారి, సుమలత పాల్గొన్నారు.

## కసుకర్రు లో ఉచిత కంటి వైద్య శిబిరం



పొన్నూరు మార్చి22( ప్రజా పాలన ప్రతినిధి) :మండల పరిధి కసుకర్రు గ్రామంలో మంగళవారం వాసవి స్వర్ణపురి కపుల్స్ క్లబ్, వాసవి వనిత క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో వేణుగోపాల స్వామి దేవస్థానం ఆవరణంలో ఎల్.వి.ప్రసాద్ నేత్ర వైద్యశాల సిబ్బంది ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. 104 మంది కి కంటి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. గ్రామ మాజీ సర్పంచ్ జక్క శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రజలు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్తులు కోరారు. వాసవి లయన్స్ ఫాస్ట్ సిహెచ్. నాగేంద్రరావు, జోన్ చైర్మన్ ఆలపాటి శ్రీనివాస్, జనసేన గుప్తా, రోశయ్య, ఐవిఎఫ్ రామకృష్ణ, భీమేశ్వరరావు, జవ్వాజి సత్యనారాయణ, ఆలపాటి శ్రీదేవి,ఎల్. పద్మజ నేరెళ్ళ హరిప్రియ, నేరెళ్ల రమేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి గేట్ ఈ ఎస్ పోటీల పరీక్షలపై అవగాహన కలిగి ఉండాలి



పొన్నూరు మార్చ్22( ప్రజా పాలన ప్రతినిధి) :నేటి పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థి గేట్ ఈ ఎస్ పోటి పరీక్షలపై అవగాహన కలిగి ఉండాలని మేడ్ ఈజీ సంస్థ లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్ హోల్డర్ జి. జితేంద్ర తివారి అన్నారు. మంగళవారం చేబ్రోలు ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన హైదరాబాద్ మేడ్ ఈజ్ ట్రైనింగ్ అకాడమీ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ సర్వీసెస్ పరీక్షలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఇంజనీరింగ్, గేట్ సర్వీస్ పరీక్ష స్కోర్ లో వివిధ ప్రభుత్వ, బహుళజాతి సంస్థల్లో ఉద్యోగావకాశాలు సులభంగా పొందుతారని తివారి అన్నారు. ప్రతి విద్యార్థి ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం లోనే పరీక్షలకు కావలసిన నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతోపాటు కళాశాల వైస్ వైస్ ప్రెసిడెంట్ గొట్టిపాటి మస్తాన్ చౌదరి , డైరెక్టర్ ఎం. శ్రీనివాస్ చౌదరి, ప్రిన్సిపాల్ డాక్టర్ ముప్పాళ్ళ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి నివారణపై కృష్ణాజిల్లాలో విస్తృత ప్రచారం !!




మచిలీపట్నం ,ప్రజాపాలన ప్రతినిధి : మానవాళికి ఎంతో ప్రమాదకరమైన క్షయ వ్యాధి నివారణ పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తతో ఉండాలని, మార్చి 24 వ తేదీన ' వరల్డ్ టీబి డే ' సంద ర్భంగా ఆ వ్యాధిపై జిల్లావ్యాప్తంగా 21 టీ బి యూనిట్ల పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహి స్తున్నట్లు కృష్ణాజిల్లా క్షయవ్యాధి నివారణాధికారిణి జి. జె నాగలక్ష్మి తెలిపారు. కృష్ణాజిల్లా కలెక్టర్ జె. నివాస్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆమె అన్నారు. విజయవాడ వరల్డ్ విజన్, ఫాక్ట్ ప్రాజెక్ట్ సంయుక్త సహకారంతో ప్రపంచ ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవ అవగాహన కార్యక్రమం ద్వారా ప్రజలను మరింత అప్రమత్తం చేస్తూ పలు కూడళ్లలో కళాకారుల చేత క్షయ వ్యాధిపై కళాజాత , కర పత్రాల ద్వారా విస్తృత ప్రచారం చేస్తున్నారు. మచిలీపట్నం సీనియర్ ట్రీట్మెంట్ సూపెర్వైజర్ విజయ గౌరీ , పి బి హెల్త్ విజిటర్ ప్రసాద్ బాబు , డాట్ ప్లస్ సూపెర్వైజర్ ధనలక్ష్మి , ఎం పి హెచ్ ఎస్ మురళి, సుధాకర్ లు మాట్లాడుతూ, గతంలో ఈ వ్యాధి నివారణకు పూర్తిస్థాయిలో మందులు అందుబాటులో ఉండేవి కావని కానీ, అత్యాధునిక వైద్యసేవలు అందుబాటులోకి ఇపుడు వచ్చాయని . ప్రాథమిక దశలోనే గుర్తిసే నివారణ అత్యంత సులువని, మందులు వాడడంలో నిర్లక్ష్యం వీడితేనే క్షయ నివారణ సాధ్యమని అందరికి అర్థమయ్యేలా చెబుతున్నారు. పుట్టిన పిల్లలకు బీసీజీ వ్యాక్సిన్ ఇప్పించాలి. దగ్గినా, తుమ్మినా నోటికి గుడ్డ లేదా రుమాలు అడ్డంగా పెట్టుకోవాలి. ఎక్కడ పడితే అక్కడ బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మరా దు. ఉమ్మితే దానిపై మట్టిని కప్పాలి. ఎక్కువ ప్రోటీన్లు కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవాలి. వ్యాధిగ్రస్తులు ఉన్న ఇంట్లో ఆరేండ్లలోపు పిల్లలు ఉంటే వారికి వైద్యుడి సలహా మేరకు ఐసోనియాజైడ్ మందులను ఇప్పించాలి. వ్యాధిగ్రస్తులు వైద్యుడి సలహా మేరకు నిర్ణీత సమయం వరకు క్రమం తప్పకుండా మందులు వాడాలి. వ్యాధి లక్షణాలు తగ్గినట్లు అనిపిస్తే మందులు వేసుకోవడం మానరాదు. కోర్సు మధ్యలో మందులు మానేస్తే అవి శరీరంపై పనిచేయకుండా పోతాయిని,ఇలాంటి సమయంలో వ్యాధిని నివారించడం కష్టతరమవుతుంది. వ్యాధిగ్రస్తులు మందులు వాడుతున్న సమయంలో యాక్షన్, రియాక్షన్ ఏమీ ఉన్నా వెంటనే వైద్యుడిని సంప్రదించాలని జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారులు ప్రచారం చేస్తున్నారు.

## జలమే జీవ మనుగడకు ఆధారం



గన్నవరం, ప్రజాపాలన ప్రతినిధి మార్చి 22:బాపులపాడు మండలం రంగన్న గూడెం రూరల్ డెవలప్మెంట్ సొసైటీ (ఆర్.ఆర్. డి.ఎస్) ఆధ్వర్యంలో ఈరోజు సాయంత్రం ప్రపంచ జల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించి కమ్యూనిటీ హాల్లో ఆర్.ఆర్. డి.ఎస్ అధ్యక్షులు మొవ్వ శ్రీనివాసరావు అధ్యక్షతన ప్రపంచ జల దినోత్సవ సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జలవనరుల రంగ నిపుణులు సాగు నీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ ప్రపంచ జల దినోత్సవం ఈ ఏడాది అంశం" భూగర్భజలం- కనిపించనది కనిపించేలా చేయటం" నీటి నిల్వ, పొదుపు, వినియోగం, పరిరక్షణలో ఈప్పటికైనా మన దృక్పథం, ఆలోచనా సరళి మారాలి అన్నారు. నీరు ఇంకెంత మాత్రము ఉచితంగా దొరికే అపరిమితమైన సహజవనరు కాదనే సత్యాన్ని ప్రజలు గుర్తించాలి. ఈరోజు మనము చేసే నీటి ఆదా రేపటికి నిధి అని పౌరులు గుర్తించాలి, వ్యవసాయ రంగంలో సమర్థ నీటి వినియోగాన్ని ప్రోత్సహించి నీటి వృధాను అరికట్టడానికి రైతులందరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. మనకు అందుబాటులో ఉన్న నీటిలో 97% సముద్ర జలాలు గా ఉంటుందని, రెండు శాతం మంచు రూపంలో ఉంటుందని, మిగిలిన ఒక్క శాతం మాత్రమే మనకు అందుబాటులో ఉంటుందని, దానికోసమే మనము నిరంతరము పోరాటం చేసుకుంటామని, నేలపై పడే ప్రతి వాన చినుకును ఒడిసిపట్టి , ఇంకుడు గుంటలు, బోర్ల రీఛార్జ్ చాంబర్లు, పంట కుంటలు ద్వారా వర్షపునీటిని ఇంకింపచేసి భూగర్భ జలాల పరిరక్షణ కు ప్రజలందరూ కృషిచేయాలని జలము లేనిదే జీవము లేదని జనులంతా నీటి విలువ తెలుసుకుని సాగితే భవిష్యత్తులో నీటి కష్టాలు, కొరత ,జల గండాలకు చోటు ఉండదన్నారు. ఈ సమావేశంలో జల సంరక్షణ కు కృషి చేస్తున్న సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ నజీమున్నిషా ను, వెల్ఫేర్ అసిస్టెంట్ సి. హెచ్ ప్రసాద్ ను దుశ్శాలువతో ఘనంగా సత్కరించి పూల బొకే అందించారు.

## జిల్లాకేంద్రం కోరుతూ జనసేన శ్రేణుల నిరసన దీక్ష



నరసాపురం, మార్చి 22 (ప్రజాపాలన ప్రతినిధి) : నూతనంగా ఏర్పాటు చేయనున్న జిల్లాకు నరసాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాలు మంగళవారం 50వ రోజుకు చేరుకున్నాయి. దీనిలో భాగంగా జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దీక్షా శిబిరంలో మంగళవారం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ముందుగా స్థానిక జనసేన పార్టీ కార్యాలయం నుండి దీక్షా శిబిరం వరకు పార్టీ శ్రేణులతో జనసేన నేతలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ దీక్షలో జనసేన నేతలు బొమ్మిడి నాయకర్, తోట శ్రీధర్, భారతి సురేష్, యాదంరెడ్డి సుబ్బారావు, కర్రా శ్రీను బొమ్మిడి కృష్ణమూర్తి, పడాల శ్రీను, తోట అరుణ, బొమ్మిడి సూర్యకుమారి, కొప్పాడి కృష్ణవేణి, పోలిశెట్టి నళిని, పిప్పళ్ల సుప్రజ తదితరులు పాల్గొనగా వీరికి మద్దతుగా అఖిలపక్ష జేఏసీ నేతలు పొత్తూరి రామరాజు, నెక్కంటి సుబ్బారావు, డాక్టర్ ఇలపకుర్తి ప్రకాష్, ఆరేటి మృత్యుంజయరావు, రాయుడు శ్రీరాములు, పాలూరి బాబ్జి, చాగంటి మురళీకృష్ణ, వలవల నాని, ఆకన చంద్రశేఖర్, ఆకుల వెంకటస్వామి, కానూరి శ్రీనివాస్, వనితా క్లబ్ సభ్యులు తమ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ గత 50 రోజులుగా నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు, ప్రజా సంఘాలు, విద్య, వాణిజ్య సంస్థలు పార్టీలకతీతంగా నరసాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ స్వచ్ఛందంగా, శాంతియుతంగా తమ నిరసన వ్యక్తంచేస్తున్నా స్థానిక ఎమ్మెల్యే గాని ముఖ్యమంత్రి గానీ ఇంతవరకు స్పందించకపోవడం దుర్మార్గమని విమర్శించారు. ఈ ప్రాంతానికి జిల్లా కేంద్రం వస్తే యువతకు ఉద్యోగాలు, ఈ ప్రాంతంలో విద్యా, వాణిజ్య రంగాలు అభివృద్ధి చెందుతాయని ప్రజలు చిరకాలంగా ఎదురుచూస్తున్నారని అన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే వశిష్ఠ వారధి, ఆక్వా యూనివర్సిటీల కంటే ముందు జిల్లాకేంద్రం చాలా అవసరమని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఈ ప్రాంత ప్రజల మనోభావాలను పరిగణలోకి తీసుకొని తక్షణమే నరసాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.

## మండల పరిషత్ కార్యాలయంలో జల దినోత్సవ వేడుకలు



పి. గన్నవరం, ప్రజా పాలన ప్రతినిధి.. సమస్త మానవాళికి నీరే జీవనాధారం అని పి. గన్నవరం ఎంపీడీఓ కుమార్ తెలిపారు. ఈ మెరకు పి. గన్నవరం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన నీటి దినోత్సవ వేడుకల్లో ఆయన మాట్లాడుతూ నీటిని పొదుపు చేసేందుకు ప్రజలందరూ కృషి చెయ్యాలని సూచించారు. ఈ సందర్భంగా నీటి పొదుపు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పీబిఎన్ కళాశాలలో అంతర్జాతీయ అటవీ దినోత్సవ కార్యక్రమం



పొన్నూరు మార్చ్22( ప్రజా పలన ప్రతినిధి) :స్థానిక పి బి ఎన్ కళాశాలలో మంగళ వారం అంతర్జాతీయ అటవీ దినోత్సవ కార్యక్రమం జరిగింది. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. శివకుమారి పాల్గొని మాట్లాడుతూ అటవీ సంపద వల్ల పర్యావరణ సమతుల్యం పెరిగి జీవ వాయువు వెలువడి మానవ మనుగడ సాగుతుందని ఈ సందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీకాంత్ మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి పర్యావరణం విశిష్టతను గుర్తించి మార్చి 22న అటవీ దినోత్సవాన్ని ప్రకటించటం హర్షనీయం అన్నారు. ఎకో క్లబ్ అధ్యక్షుడు శ్రీ హర్ష పర్యావరణ విశిష్టతను విద్యార్థులకు తెలియపరిచారు. కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు ల వద్ద ధాన్యం కొనుగోళ్లు చేయటం లేదనేది అవాస్తవం: కిషోర్



వినుకొండ మార్చి 22(ప్రజాపాలన ప్రతినిధి): ఈపూరు మండలం కొచ్చెర్ల గ్రామంలో రైతుల వద్ద ధాన్యం కొనుగోళ్లు చేయటం లేదని అబద్దపు ప్రచారం జరుగుతోందని గ్రామ వ్యవసాయ శాఖ అధికారి (విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్) తెలియజేశారు. కావాలని ప్రభుత్వం పై బురద చల్లే ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. మేము డిసెంబర్ 27వ తేది నుంచి రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేస్తున్నామని, ఇప్పుటి వరకు 214 మంది రైతుల వద్ద 11,011.60 క్వింటాల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. ఈ నెల 21వ తేదిన బండి ఏడుకొండలు అనే రైతు మీడియా ముఖంగా రైతు భరోసా కేంద్రం లో ధాన్యం కొనుగోళ్లు చేయటం లేదనేది తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, నిజానికి ఆరైతు ఏనాడు %=దీఖ% కి వచ్చి తమ ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అడగటం కాని, గిట్టుబాటు ధరల గురించి కాని తనను ఏనాడు అడగలేదని అతను కావాలనే మీడియా లో అబద్దపు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ధాన్యం అమ్మదలచిన రైతులు %=దీఖ%ను సంప్రదించవలసిందిగా కోరారు.

## చేనేత రంగ సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించి, పరిష్కారానికి కృషి చేస్తాం

వేటపాలెం ప్రజాపాలన ప్రతినిధి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించి, కోవిడ్ మహమ్మారి కారణంగా సంక్షోభం ఎదుర్కొం టున్న, చేనేత రంగ సమస్యల పరి ష్కారానికి కృషి చేస్తామని, విశ్రాంత జిల్లా, అడిషనల్సెషన్స్ జడ్జి డా.ఎస్.ఎస్. ఎస్.జయరాజ్ తెలిపారు. మండలంలోని దేశాయిపేటలోని చల్లా వారి కళ్యాణమండపంలో, రాష్ట్ర చేనేత జన సమాఖ్య ఆధ్వర్యంలో, కోవిడ్ మహమ్మారి వలన చేనేత, చేతివృత్తుల సంక్షోభంపై బహి రంగ విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని 35మంది చేనేతకార్మికులు కరోనా కారణంగా నూలు, ముడి సరుకు ధరలపెంపు, మార్కెటింగ్, పని కల్పన, మజూరీ తగ్గుదల, రుణాలు, ఆకలి చావులపై బహిరంగ విచారణ న్యాయ నిరేతలకు తెలియజేశారు. అనంతరం జయరాజ్ మాట్లాడుతూ, దేశంలో వ్యవసాయ రంగం తర్వాత చేనేత రంగం అతిపెద్ద ఉపాధి రంగమని, గతమెంతో ఘనమైన కీర్తి గల చేనేత రంగం నేడు నిర్వీర్యమవుతుందని, దీనికి ప్రధాన కారణం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చేనేత రంగంపై సరైన అవగాహన, ప్రణాళికాకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలరూపకల్పన, బడ్జెట్ కేటాయింపు చేయక అభివృద్ధికి సహకారం అందించడం లేదని, పోరాటాల ద్వారానే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, చేనేతలందరూ ఐక్యతతో, రాజ్యాంగం కల్పించిన హక్కు ద్వారా పోరాటాలు చేసి, సమస్యల పరిష్కారం పొందాలని అన్నారు. చేనేత ఉత్పత్తి సహకార సంఘాలు పునఃనిర్మాణం చేయాలని, ప్రతి చేనేత కుటుంబం ప్రతి రోజూ 16 నుంచి 18 గంటలు పని చేసినా, సరైన మజూరీ అందడం లేదని, కనీస వేతన చట్టం చేనేతలకు కల్పించాలని, జీఎస్టీ ద్వారా అధిక పన్నుల భారం చేనేత కార్మికులపై పడుతుందని, అప్పులతో చేనేతకార్మికులు జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. హ్యాండ్లూంపై తయారయ్యే వస్త్రాన్ని, పవర్ లూంపై తయారు చేస్తూ, తక్కువ ధరకే పవర్ లూం వస్త్రం, హ్యాండ్లూం వస్త్రంగా అమ్ముతుండటంతో, మగాలపై తయారైన వస్త్రాన్ని అధిక ధరకు కొనేందుకు, కొనుగోలుదారులు మక్కువ చూపలేకపోవడంతో వస్త్రనిల్వలు పెరిగి చేనేతలు నష్టపోతున్నారని అన్నారు. అంతేకాక ప్రభు త్వాలు తీసుకుంటున్న తప్పుడునిరయాలు, దళారీవ్యవస్థల వలన చేనేతకార్మికులు నష్టపోతు న్నారని, బహిరంగవిచారణలో అన్నారు. నియోజ కవర్గంలో చేనేత కార్మికులు అందించిన, చేనేత రంగ సమస్యల సమాచారాన్ని క్రోఢీకరిం చి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్ళి పరి ష్కారదిశగా చర్యలు తీసుకుంటామని అన్నారు. రాష్ట్ర చేనేత జన సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు మాచర్ల మోహనరావు





మాట్లాడుతూ, చీరా లతో పాటు ఈనెల 20న మదనపల్లిలో, తెలంగాణలోని పోచంపల్లిలో 23న బహిరంగ విచారణ చేపట్టి చేనేత సమస్యలను, ప్రభుత్వాల దృష్టి తీసుకెళ్లడం జరుగుతుందని, చేనేత సమస్యలపై నిరంతర పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఆర్థిక శాస్త్ర ప్రొఫెసర్ ఎం. కోటేశ్వరరావు, రాజనీతి శాస్త్ర ప్రొఫెసర్ ఎం. రవిశేఖర్, చేనేత రంగ నిపుణులు కేజే. రావూరావు, బడ్జెట్ విశ్లేషకులు, పబ్లిక్ ఎంక్వయి రీ కమీషన్ జాతీయ సభ్యులు ఉమేష్ బాబు, పబ్లిక్ ఎంక్వయిరీ కమీషనర్ అన్నీ నామాలా, రాష్ట్ర దేవాంగ కార్పోరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర, రాష్ట్ర చేనేత జన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు దేవన వీరనాగేశ్వరరావు, దాశరధి, కర హనుమంతరావు, సజ్జా శ్రీనివాసరావు, ప్రతినిధులు, పలు వురు చేనేత నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## మన హీరోల దారిలోనే తమిళ స్టార్ హీరో



కరోనా వల్ల ఏడాది.. రెండేళ్ల సమయం ను వృదా చేసుకున్న టాలీవుడ్ స్టార్ హీరోలు పలువురు రాబోయే రెండేళ్ల కాలం లో వరుసగా సినిమాలను విడుదల చేసేందుకు గాను ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే ఒక్కొక్క హీరో రెండు మూడు అంతకు మించి సినిమాలకు కమిట్ అవ్వడంతో పాటు వాటిని చాలా స్పీడ్ గా చేస్తున్నారు. చిరంజీవి చేతిలో అరడజనుకు పైగా సినిమాలు ఉన్నాయి.. బాలకృష్ణ మూడు సినిమాలను లైన్ లో పెట్టాడు. ఇక ఇతర యంగ్ స్టార్ హీరోలు కూడా అదే జోష్ తో ఉన్నారు. ఇప్పుడు తెలుగు హీరోల మాదిరిగానే తమిళ స్టార్ హీరో సూర్య కూడా బ్యాక్ టు బ్యాక్ సినిమాలను చేసేందుకు సిద్దం అవుతున్నాడు. ప్రస్తుతం సినిమాలకు సంబంధించిన షూటింగ్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఆకాశమే నీ హద్దురా మరియు జై భీమ్ సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ సక్సెస్ లను దక్కించుకున్న సూర్య తాజాగా ఈటీ అనే సినిమా తో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఆ సినిమా నిరాశ పర్చింది. అయినా కూడా ఏమాత్రం తగ్గకుండా బ్యాక్ టు బ్యాక్ సినిమాలను ఈయన చేస్తున్నాడు. తమిళ మీడియా వర్గాల కథనాలు మరియు తమిళ సినీ వర్గాల నుండి అందుతున్న సమాచారం ప్రకారం సూర్య ప్రస్తుతం మూడు నాలుగు సినిమాలను లైన్ లో పెట్టాడు. ఆ సినిమా లు ఈ ఏడాది తో పాటు వచ్చే ఏడాదిలో బ్యాక్ టు బ్యాక్ విడుదలకు సిద్దం అవుతున్నాయని తెలుస్తోంది. ఇటీవలే సూర్య హీరోగా బాలా దర్శకత్వంలో ఒక సినిమా పట్టాలెక్కింది. మరో వైపు వెట్రి మారన్ దర్శకత్వంలో కూడా సూర్య సినిమా కన్ఫర్మ్ అయ్యింది. బాలా సినిమా పూర్తి అయిన వెంటనే వెట్రి మారన్ దర్శకత్వంలో సినిమా ను పట్టాలెక్కించే అవకాశం ఉందని అంతా భావించారు. కాని అనూహ్యంగా బాలా దర్శకత్వంలో ఒక వైపు సినిమా షూటింగ్ జరుగుతూ ఉండగానే మరో వైపు వెట్రి మారన్ దర్శకత్వంలో సినిమా షూటింగ్ కూడా మొదలు అయ్యింది. ఈ రెండు సినిమాలు కూడా దాదాపు ఒకే సమయంలో పూర్తి అవుతాయని అంటున్నారు. అన్ని అనుకున్నట్లుగా జరిగితే ఈ ఏడాదిలోనే రెండు సినిమాలు కేవలం 45 నుండి 50 రోజుల గ్యాప్ లో ప్రేక్షకుల ముందుకు వస్తాయని తమిళ ఇండస్ట్రీ వర్గాల వారు అంటున్నారు. ఇప్పటికే ఈటీ సినిమా తో ఈ ఏడాది లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన సూర్య ఈ రెండు సినిమాలను కూడా విడుదల చేస్తే ఏడాది లో మూడు సినిమాలు విడుదల చేసిన ఘనత దక్కించుకున్న తమిళ స్టార్ హీరోగా నిలుస్తాడు.

## 7 మిలియన్ ఫ్యామిలీ తో అక్కినేని యంగ్ హీరో.!



మన టాలీవుడ్ లో ఉన్నటువంటి మంచి యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోస్ లో అక్కినేని కుటుంబం హీరో అక్కినేని నాగ చైతన్య కూడా ఒకడు. అయితే నాగ చైతన్య ఒక ఫైనెస్ట్ యాక్టర్ గా మన టాలీవుడ్ లో పేరు తెచ్చుకున్నాడు. మరి ఇప్పుడు మళ్ళీ కెరీర్ లో బౌన్స్ బ్యాక్ అయ్యి బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకున్న చైతు ఇపుడు లేటెస్ట్ గా తన సోషల్ మీడియాలో 7 మిలియన్ ఫ్యామిలీ కి చేరుకున్నాడు. ప్రముఖ సోషల్ మీడియా యాప్ ఇన్స్టాగ్రామ్ లో ఈ మైల్ స్టోన్ ని తాను టచ్ చేసాడు. మరి అలాగే మన టాలీవుడ్ హీరోస్ లో 7 మిలియన్ ఫాలోవర్స్ కలిగిన అతి తక్కువమంది సెలెబ్రెటీస్ లో తాను ఇప్పుడు ఒకడిగా నిలిచాడు. మరి ఇదిలా ఉండగా ప్రస్తుతం చైతూ "థ్యాంక్ యూ" సినిమా మరియు బాలీవుడ్ లో "లాల్ సింగ్ చద్దా" మరియు ఓ వెబ్ సిరీస్ ని చేస్తున్నాడు.

## నయనతార షాకింగ్ నిర్ణయం.. నిజమేనా?



గత కొంత కాలంగా తమిళ స్టార్ హీరోయిన్ నయనతార యంగ్ డైరెక్టర్ విఘ్నేష్ శివన్ సహజీవనం చేస్తున్నారు. ప్రేమలో వున్న వీరిద్దరు త్వరలో పెళ్లి చేసుకోబోతున్నారని గత కొంత కాలం వార్తలు వినిపించాయి. అయితే ఈ వార్తలపై నయతన తార కానీ డైరెక్టర్ విఘ్నేష్ శివన్ కానీ స్పందించలేదు. రోజులు నెలలు ఇయర్స్ గడిచిపోయాయి. ఇద్దరి పై వరుస వార్తా కథనాలు వినిపిస్తూనే వున్నాయి ఫైనల్ గా ఈ వార్తలకు నయనతార ఓ ఇండర్వ్యూలో ఫుల్ స్టాప్ పెట్టింది. ఎంగేజ్ మెంట్ జరిగిందని ఇద్దరం త్వరలో పెళ్లి చేసుకోబోతున్నామని ప్రకటించింది. విఘ్నేష్ శివన్ కూడా తాము సహజీవనంలో వున్నామని స్పష్టం చేశాడు. అప్పటి నుంచి ఈ ఇద్దరు చెట్టపట్టాలేసుకుని తిరగడం మొదలుపెట్టారు. పెళ్లెప్పుడు అంటే దానికి ఇంకా టైమ్ రాలేదని చెబుతూ వచ్చారు. ఆ టైమ్ వస్తే ఖచ్చితంగా తెలియజేస్తామని విఘ్నేష్ శివన్ సోషల్ మీడియా వేదిగా వెల్లడించారు. ఇదిలా వుంటే తాజాగా వీరిద్దరూ కలిసి చెన్నైలోని ఓ టెంపుల్ లో ప్రత్యేక పూజాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విఘ్నేష్ శివన్ .. నయనతార నుదుడిపై సిందూరం దిద్దడంతో వీరు రహస్య వివాహం చేసుకున్నారనే వార్త నెట్టింట వైరల్ గా మారింది. దీనిపై ఈ జంట నుంచి ఎలాంటి రిప్లై రాలేదు. కనీసం ఈ వార్తలని కండించనూ లేదు. ఇదిలా వుంటే తాజాగా మరో వార్త ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారింది. నయనతార సరోగసీ ద్వారా పాపుకు జన్మనివ్వడానికి రెడీ అవుతున్నారని తాజాగా ఓ వార్త నెట్టింట వైరల్ అవుతోంది. ఇటీవల చాలా మంది తారలు సరోగసీ ద్వారా సంతానాన్ని పొందుతున్నారు. వారి తరహాలోనే నయనతార కూడా సరోగసీ ద్వారా ఓ పాపుకు జన్మనివ్వాలనుకుంటోందని ఇందుకు సంబంధించే ఇటీవల చెన్నైలోని ఓ టెంపుల్ ఓ ప్రత్యేకంగా పూజాలు చేశారని తాజాగా వార్తలు వినిపిస్తున్నాయి. ఇది ఎంత వరకు నిజం? ఎంత వరకు అబద్ధం అన్నది తెలియాలంటే తాజా వార్తలపై నయనతార లేదా విఘ్నేష్ శివన్ స్పందిస్తే కానీ క్లారిటీ రాదు. మరి ఈ వార్తలపై నయనతార లేదా విఘ్నేష్ శివన్ స్పందిస్తారా? లేక లైట్ తీసుకుంటారా? అన్నది తెలియాలంటే వేచి చూడాల్సిందే. ఇదిలా వుంటే విఘ్నేష్ శివన్ తన తదుపరి చిత్రాన్ని తల అజిత్ కుమార్ తో చేయబోతున్నారు. ఈ ప్రాజెక్ట్ ని సన్ పిక్చర్స్ అత్యంత భారీ స్థాయిలో పిర్మించబోతోంది. ఇందుకు సంబంధించిన అఫీషియల్ అనౌన్స్ మెంట్ ని ఇటీవలే ప్రకటించారు.

## హౌరా బ్రిడ్జ్ సాక్షిగా ట్రిపుల్ ఆర్ హల్ చల్



ట్రిపుల్ ఆర్.. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా మారుమోగుతున్నపేరిది. బాహుబలి తరువాత దక్షిణాది నుంచి వస్తున్న సినిమా కావడంతో దేశం మొత్తం ఈ సినిమా పై అటెన్షన్ ని పాటిస్తోంది. అంతే కాకుండా ఇద్దరు క్రేజీ స్టార్ లు మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ తొలిసారి కలిసి నటించిన చిత్రం కావడం కూడా ఈ మూవీపై సర్వత్రా ఆసక్తి నెలకొనడానికి ప్రధాన కారణంగా మారింది. ఇక ఈ మూవీ కోసం ప్రేక్షకులు అభిమానులు దాదాపు మూడున్నరేళ్లుగా ఎదురుచూస్తుండంతో ట్రిపుల్ ఆర్ పై సహజంగానే అంచనాలు పెరిగాయి. ఆ అంచనాలకు ఏ మాత్రం తీసిపోని విధంగా చిత్రబృందం దేశ వ్యాప్తంగా సినిమా ప్రచారాన్ని హోరెత్తిస్తోంది. దేశంలో వున్న ప్రధాన నగరాల్లో పర్యటిస్తున్న ట్రిపుల్ ఆర్ బృందం మంగళవారం కోల్ కతాకు చేరింది. అక్కడి హౌరా బ్రిడ్జి సాక్షిగా హల్ చల్ చేసింది. ఈ రోజు ఉదయమే కోల్ కతా చేరుకున్న చిత్ర బృందం హౌరా బ్రిడ్జి ని తిలకించి అక్కడే మీడియాతో ముచ్చటించింది. రాజమౌళి రామ్ చరణ్ ఎన్టీఆర్ ఈ ముగ్గురు ఈ రోజు ఉదయమే కోల్ కతా చేరుకుని అక్కడ హల్ చల్ చేయడం మొదలుపెట్టారు. ఇక్కడ విశేషం ఏంటంటే ఎలాంటి ప్రత్యేక ఏర్పాట్లు లేకుండా హైరా బ్రిడ్జ్ సమీపంలో రాజమౌళి రామ్ చరణ్ ఎన్టీఆర్.. ఈ ముగ్గురు నిలబడే వుండి మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియా వర్గాలు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు చెప్పడం విశేషం. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం నెట్టింట సందడి చేస్తున్నాయి. ఈ నెల 14 నుంచి ప్రచార పర్వాన్ని ఎత్తర జెండా..అంటూ సాగే సెలబ్రేషనల్ లిరికల్ వీడియోతో ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ బుధవారం హైదకరాబాద్ లో జరిగే ప్రత్యేక ఈ వెంట్ తో ట్రిపుల్ ఆర్ ప్రమోషన్స్ కి ఫుల్ స్టాప్ పెట్టబోతున్నారు. ఫైనల్ గా హైదరాబాద్ లో తెలుగు మీడియాతో ముచ్చటించి ప్రమోషన్స్ కి బిగ్ బ్రేక్ ఇవ్వబోతున్నారు. ఇదిలా వుంటే ఈ మూవీ ఇప్పటికే వరల్డ్ వైడ్ గా సంచలనం సృష్టిస్తోంది. ఎన్టీఆర్ అభిమానులు వివిధ దేశాల్లో తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు. కెనడా ఎన్టీఆర్ ఫ్యాన్స్ కార్ ర్యాలీతో ఎన్టీఆర్ ని ఆశ్చర్యపరిచిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం నెట్టింట సందడి చేస్తున్నాయి. 1920 ప్రీ ఇండిపెండెన్స్ నేపథ్యం లో సాగే ఈ చిత్రంలో అల్లూరి సీతా రామరాజుగా రామ్ చరణ్ కొమరం భీం గా యంగ్ టైగర్ ఎన్టీఆర్ నటించారు. కీలక పాత్రల్లో హాలీవుడ్ నటులు రే స్టీవెన్ సన్ ఒలివియా మోరీస్ అలీసన్ డూడీ అజయ్ దేవగన్ సముద్రఖని నటించారు. రామ్ చరణ్ కు జోడీగా బాలీవుడ్ బ్యూటీ అలియా భట్ నటించిన విషయం తెలిసిందే. ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్న ఈ మూవీ మార్చి 25న విడుదల కాబోతోంది.

## రాఖీభాయ్ కి ముందే రంగంలోకి విజయ్




తమిళ స్టార్ హీరో ఇళయదళపతి విజయ్ కి కోలీవుడ్ లో వున్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఆయన నటించిన చిత్రాలు ఇటీవల వరుసగా బాక్సాఫీస్ వద్ద వందల కోట్లు కలెక్ట్ చేస్తూ సంచలనం సృష్టిస్తున్నాయి. లోకేష్ కనగరాజ్ డైరెక్షన్ లో ఇటీవల చేసిన 'మాస్టర్' చిత్రం తెలుగు తమిళ భాషల్లో భారీ వసూళ్లని రాబట్టింది. దీంతో ఆయన నటిస్తున్న తాజా చిత్రంపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. 'మాస్టర్' తరువాత విజయ్ నటిస్తున్న భారీ చిత్రం 'బీస్ట్'. నెల్సన్ దిలీప్ కుమార్ తెరకెక్కించిన ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ బ్యానర్ పై కళానిధి మారణ్ నిర్మించారు. బుట్టబొమ్మ పూజా హెగ్డే హీరోయిన్ గా నటించిన ఈ మూవీ రిలీజ్ డేట్ ని ఎట్టకేలకు చిత్ర బృందం మంగళవారం ప్రకటించింది. ఇటీవలే సెన్సార్ కార్యక్రమాలు పూర్తవడంతో ఈ చిత్రాన్ని ఏప్రిల్ 13న వరల్డ్ వైడ్ గా విడుదల చేస్తున్నట్టుగా మేకర్స్ రిలీజ్ డేట్ పోస్ట్ తో ప్రకటించారు. యు/ఏ సర్టిఫికెట్ లభించింది. తమిళంలో పాటు ఈ మూవీ తెలుగులోనూ అత్యంత భారీ స్థాయిలో విడుదల కానుంది. ఇటీవల విడుదల చేసిన రిలికల్ వీడియోలు నెట్టింట రికార్డులు సృష్టించాయి. దీంతో ఈ మూవీపై సహజంగానే అంచనాలు ఏర్పడ్డాయి. ఈ మూవీ రిలీజ్ తరువాత రోజే కన్నడ రాకింగ్ స్టార్ యష్ నటించిన క్రేజీ మూవీ 'కేజీఎఫ్ చాప్టర్ 2' రిలీజ్ కాబోతోంది. దీంతో ట్రేడ్ వర్గాల్లో ఆసక్తికరమైన చర్చ మొదలైంది. రాఖీ భాయ్ కి ముందే రంగంలోకి దిగుతున్న విజయ్ తుఫాన్ దెబ్బికి నిలడబడతాడా అన్నదే ఇప్పుడు ప్రధాన సమస్యగా మారింది. 'కేజీఎఫ్ చాప్టర్ 2' పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందే. ఈ చిత్రాన్ని ఐదు బాషల్లో భారీ స్థాయిలో అత్యధిక థియేటర్లలో రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. అది విజయ్ 'బీస్ట్'కి ఇబ్బందికరంగా మారే అవకాశం వుందని వార్తలు వినిపిస్తున్నాయి. ఇదిలా వుంటే ఈ మూవీ తెలుగు థియేట్రికల్ హక్కులు రికార్డు స్థాయి మొత్తానికి ఓ ప్రముఖ సంస్థ సొంతం చేసుకున్నట్టుగా చెబుతున్నారు. మెర్సల్ మాస్టర్ చిత్రాలతో క్రమ క్రమంగా విజయ్ చిత్రాలకు మంచి మార్కెట్ క్రియేట్ అయింది. తాజాగా అది 'బీస్ట్'కి మరింత ప్లస్ గా మారిందని ఈ చిత్ర థియేట్రికల్ హక్కులని దాదాపు 11 కోట్లకు ఓ ప్రముఖ సంస్థ సొంతం చేసుకోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. గతంలో విజయ్ నటించిన 'మాస్టర్' చిత్ర థియేట్రికల్ రైట్స్ కు 6 కోట్లు ఇచ్చారు. అయితే అది 14 కోట్లు వసూలు చేసి నిర్మాతకు లాభాల్ని తెచ్చిపెట్టింది. దీన్ని గమనించి 'బీస్ట్'కి భారీగా డిమాండ్ చేశారట. దీంతో 11 కోట్లు థియేట్రికల్ రైట్స్ కోసం తెలుగు నిర్మాత ఆఫర్ చేసి దక్కించుకున్నాడని తెలుస్తోంది. భారీ యాక్షన్ ఎంటర్ టైనర్ గా తెరకెక్కిన ఈ చిత్రంపై తెలుగుతో పాటు తమిళంలోనూ మంచి అంచనాలున్నాయి.

## జీఎఫ్2 ది అల్టిమేట్ "తుఫాన్" కి భారీ రెస్పాన్స్!




యశ్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం కేజీఎఫ్ చాప్టర్ 2. కేజీఎఫ్ కి కొనసాగింపు గా తెరకెక్కిన ఈ చిత్రం ను హొంబలే ఫిల్మ్స్ బ్యానర్ పై విజయ్ కరంగదూర్ నిర్మిస్తున్నారు. శ్రీనిధి శెట్టి హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రం పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రం నుండి విడుదల అయిన ప్రచార చిత్రాలకు ప్రేక్షకుల నుండి, అభిమానుల నుండి విశేష స్పందన లభిస్తోంది. తాజాగా ఈ చిత్రం నుండి తుఫాన్ అనే లిరికల్ వీడియో సాంగ్ ను చిత్ర యూనిట్ విడుదల చేయడం జరిగింది. ఈ పాటకి సోషల్ మీడియాలో భారీ రెస్పాన్స్ వస్తోంది. అంతేకాక అన్ని బాషల్లో ఈ పాటకి యూ ట్యూబ్ లో 26 మిలియన్స్ కి పైగా వ్యూస్ రావడం విశేషం. సంజయ్ దత్ విలన్ గా నటిస్తున్న ఈ చిత్రం పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ చిత్రాన్ని ఏప్రిల్ 14 వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా భారీగా విడుదల చేసేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తుంది.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #5+-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com